

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
ఆదివారం 9 మార్చి 2025 పేజీలు 8

- ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు
- వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు
- మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45 శాతం రాయితీలిస్తాం
- మహిళల రక్షణ కోసం శక్తి యాప్
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
- ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్ని కాన్పులైనా ప్రసూతి సెలవులు
- మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మార్కాపురంలో మహిళలతో సీఎం చంద్రబాబు ముఖాముఖి

# మహిళలకు అన్నింటా గౌరవం





4,5 లో...



## మహిళా సాధికారత ప్రభుత్వ లక్ష్యం

### సమాజ నిర్మాణంలో మహిళలే కీలకం
### మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి

రేపల్లే, మేజర్‌న్యూస్: మహిళలు సమాజానికి వెన్నుముక లాంటివారని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రేపల్లె పట్టణంలోని ఎంసిఏ హాలులో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ అమెరికాలో 15 వేల మంది మహిళలు కొన్ని నెలల పాటు పోరాడిన ఫలితంగా మార్చి 8ని మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. మహిళలు పురుషుల కంటే ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మరింతగా అభివృద్ధి చెందాలని కోరారు. మహిళలు పొలం పనులు చేసుకునే స్థాయి నుంచి కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరారన్నారు. రాష్ట్రంలో వివక్షత





లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను

మిగతా 3లో

## ఆదర్శవంత సమాజానికి మహిళలే స్ఫూర్తి

### మహిళ లేకపోతే సమాజం అంధకారం
### మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లే, మేజర్‌న్యూస్: ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో మహిళలు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాలలో నైపుణ్యం సాధించిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు సమాజంలో తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా కుటుంబ బాధ్యతలను చక్కదిద్దుతూ పురుషులకు సేవలందిస్తున్న మణిహారాలని కొనియాడారు. మహిళలు ఎక్కడైతే పూజించబడతారో అక్కడ సిరిసంపదలు వర్ధిల్లుతాయని అన్నారు. నారీమణుల సేవలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.





30 ఏళ్ల క్రితం మన సమాజంలో మహిళ వంటింటికి పరిమితమై ఉందన్నారు. కానీ నేడు మహాశక్తిగా ఎదిగి అన్ని రంగాలలో తనదైన శైలిలో గుర్తింపు పొందారని తెలిపారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని

మిగతా 3లో

## బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: అపోలో స్పెక్టర్ చీరాల వారి సౌజన్యంతో బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో ఉచిత మెడికల్ క్యాంపు, అంతర్జాతీయ మహిళా దినోత్సవము శనివారము నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ జి. నిరుపమ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో మహిళలు పాటించవలసిన జాగ్రత్తలు గురించి వివరిం చారు. తరచూ బ్రెస్ట్ క్యాన్సర్, సిరినికల్ క్యాన్సర్ గురిం చి వింటున్నామని వాటి గురించి మరింత అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె ను బిఇసీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్ర టరీ మానం నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ డాక్టర్ టి. ఈ.జి కే. మూర్తి, అధ్యాపకులు, విద్యార్థినిలు ఘనంగా సత్కరించారు. అనంతరం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజం కోసం పి4 సర్వే: డిఎల్‌పిఓ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదరికం లేని సమాజాన్ని నిర్మించటం కోసం పబ్లిక్- ప్రైవేట్- పీపుల్- పార్ట్నర్ షిప్ (పి4) సర్వే నిర్వహిస్తుందని డి ఎల్ పి ఓ శ్రీనివాసన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం చెరుకుపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి ఈ నెల 18వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సర్వే ద్వారా పేదలను అవసరాలను గుర్తించి వారి అభివృద్ధికి ఈ సర్వే దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ సర్వే తో పథకాలు పొందే కుటుంబాలకు ఎటువంటి ఆటంకం కలగదు కావున సర్వేకు ప్రజలు అందరూ సహకరించి సమగ్ర నివేదికను సచివాలయ సిబ్బందికి తెలియచేయాలని ఆయన కోరారు.

## మహిళా దినోత్సవ వేడుకలు




నిజాంపట్నం, మేజర్‌న్యూస్:న్యూస్: నిజాంపట్నం, మేజర్ న్యూస్: మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని కూచినపూడి టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కూచినపూడి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి స్రవంతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులైన ఈగ నాగేంద్రం, పోలయ్యలకు పూలదండలు దుష్యాల్వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**భట్టిప్రోలు గ్రామ పంచాయితీలో ...**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భట్టిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయిచెన్నయ్య కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు,గ్రామ సచివాలయ మహిళా సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్,మరియు ఆశ వర్కర్లు,ఏఎన్ఎం లు,నర్సులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన 6 గురికి సియం రిలీఫ్ పండ్ చెక్కులు శనివారం అందాయి. పక్కెల సలోమి మెదడు సంబధిత వ్యాధితో మరియు పెరికల నరసింహారావు,మద్దుల పద్మజ,పప్పల శ్రీకాంత్ బాబు,పట్టాన్ సుబాన్ ఖాన్,కుక్కల దివ్యాన్ష్ లు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచుకున్నారు.గ్రామానికి చెందిన టీ డి పి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా చొరవతో చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబుకు ఆధారాలతో తెలియపర్చారు.యం ఎల్ ఏ రిఫరెన్స్ లెటర్ ద్వారా సియం ఆర్ యఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో పక్కెల సలోమి కి రూ 1,48,592 లుపెరికల నరసింహారావు కు 79,969 లు,మద్దుల పద్మజ కు 78,819 లు,పప్పల శ్రీకాంత్ బాబు కు రూ 54,833లు, పట్టాన్ సుబాన్ ఖాన్ కు రూ 46,503 లు,కుక్కల దివ్యాన్ష్ కు రూ 20,934 లు,మొత్తం రూ 4,29,650 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరైన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనందబాబు శనివారం బాధిత కుటుంబాలకు అందించారు.ఈ కార్యక్రమం లో తూనుగుంట్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకే పి4 సర్వే: కలెక్టర్



రేపల్లే, మేజర్‌న్యూస్: పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకే, ప్రభుత్వం పి ఫోర్ సర్వే నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఏర్పాటు చేశారు సర్వే బృందాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఆదాయ వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పబ్లిక్ ప్రైవేట్ అండ్ పీపుల్స్ పార్టనర్షిప్ అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక సర్వేకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పి ఫోర్ సర్వే ప్రోగ్రాం ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలో అత్యల్ప ఆదాయం కలిగిన 20 శాతం కుటుంబాలను గుర్తించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా టాక్స్ పేయర్స్ ఉద్యోగులు ప్రభుత్వం నుండి జీతభత్యాలు తీసుకునేవారు తదితరులను కాకుండా సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించి ఆర్థిక భరోసా కల్పిచే దిశగా ప్రణాళికలు రూపొందించినదన్నారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విజయం వెనుక ఓ మహిళ: డాక్టర్ ఎం.సర్దార్‌బేగ్



బాపట్ల,మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎంతో ఘనంగా జరిగింది .ఈ సందర్భంలో మహిళల యొక్క గొప్పదనాన్ని స్మరించుకుంటూ ఆ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది అని తల్లి మొదలు చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో పాత్రలు, బాధ్యతలను ఆమె అనుభూకగా చేయగలదు అని ప్రతి వ్యక్తి యొక్క విజయం వెనుక ఒక మహిళ ఉంటుంది అని తెలిపారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో ఆ కళాశాల విద్యార్థులు నృత్యం, పాటలు, నాటక ప్రదర్శన ద్వారా స్త్రీ యొక్క గొప్పదనాన్ని చాటి చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మహిళా విద్యార్థులకు మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలిచిన మహిళలకు బహుమతులు, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. డాక్టర్ బ్లెస్సి సాగర్ ఎన్ఎస్ఎస్ అధికారి, ఈ గౌతమి ఓఎస్ఏ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్. సోమేశ్వరరావు, డాక్టర్ వై అరుణ కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ బి సునీత, ఎం లక్ష్మీ లావణ్య, టీచింగ్ అసోసియేట్స్ వ్యాయామ ఉపాధ్యాయు లు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి పద్మ, తదితర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు త్యాగమూర్తులు - మహిళల త్యాగాలు నిరుపమానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అవయవ దానం కోసం మహిళా దినోత్సవం రోజు మహిళలు ముందుకు రావడం శ్లాఘనీయం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ చెప్పారు. శనివారం రామకృష్ణాపురంలోని పిఎస్ కె నర్సింగ్ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవయవ దానం కోసం ముందుకు వచ్చిన మహిళలు పి ఎస్ కె విద్యా సంస్థల కార్యదర్శి పేర్లి సంపత్ కుమారి, మరుప్రోలు వారి పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిరిసెట్టి రమాదేవి లను ఆమె సత్కరించారు. సభకు బాపట్ల జిల్లా అవయవ దాతల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే సిద్ధార్థ అధ్యక్షత వహిస్తూ, అవయవ,శరీర దానం కోసం మహిళలు ముందుకు రావాలని పిలుపుని చ్చారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబా బు, పి ఎస్ కే విద్యా సంస్థల కరస్పాండెంట్ పేర్లి సునీల్ కుమార్, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ అధ్వర్యంలో మహిళా దినోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భట్టిప్రోలు మండలం వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వెల్లటూరులోని గీతా మందిరం నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వెల్లటూరు వాసవి క్లబ్ అధ్యక్షులు నాగళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గత 50 సంవత్సరాల నుండి గీతా మందిరం నిర్వాహకురాలుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూన్న వేములపల్లి వనజాక్షి ని,హరి శ్రీనివాస భజన బృందాల అధ్యక్షులు నంబూరు పద్మజ ను, ముకుంద కోలాట బృందం అధ్యక్షులు పెద్దింటి ఉదయశ్రీ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాజేటి పద్మావతి, సుగ్గుల వసుంధర తదితరులను ఘనంగా సన్మానించారు. తోపుడు బండ్ల మీద పండ్ల వ్యాపారం చేసుకునే సుగాలి మహిళలకు గొడుగులు అందజేశారు.నంబూరు నాగభూషణ రావు పర్యవేక్షణ జరిగిన ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల శ్రీధర్,బి ఎస్ ఆర్,గోలి చంద్రయ్య,పవన్,దేవకి ప్రసాద్, సుగ్గుల మధు,మాజేటి నాగభూషణం,బుర్లె సుబ్బారావు, నంబూరు తేజ,క్రాప రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈఈ భాస్కరరావును కలిసిన ఏఈ శ్రీనివాసరావు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జి భాస్కర రావు బాపట్ల డివిజన్ ఎలక్ట్రికల్ ఈ ఈ గా నూతన బాధ్యతలు చేపట్టారు. శనివారం చెరుకుపల్లి మండల కరెంటు ఏఈ పెరుగు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మండలంలోని విద్యుత్ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దీప్తి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రంగంలో మహిళలు రాణించాలి



నగరం, మేజర్‌న్యూస్ : కుటుంబాలు బలోపేతం చేసేందుకు ఆడపిల్లలను విద్యావంతులను చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటూ, ప్రతి రంగంలోనూ మహిళలు రాణిస్తున్నారని స్థానిక ఎంఇఓ జి. వీరాంజనేయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరిపూడిలో మహిళా దినోత్సవం సందర్భంగా పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పొదుపు పాటించిన కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకు ంటాయని, అందుకు మహిళలు చొరవచూపాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రహంతుల్లా, మహిళలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి మహిళ ఆర్థికంగా బలపడి సమాజంలో గౌరవంగా జీవించాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ మహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండాలని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పారిశుధ్ధ్య కార్మికులకు , సిబ్బందికి, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి కి, స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మకు పూలదండలు దృశ్యాలవాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం .శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఎం.మార్కండేయులు, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్ పంచాయితీ మెంబర్లు, మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం

## హెలీప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు

మార్కాపురం, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు మార్కాపురం పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం లభించింది.

తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలి పాడ్ వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, చీరాల శాసన సభ్యులు కొండయ్య, కందుకూరు శాసన సభ్యులు నాగేశ్వరరావు, పర్చూరు శాసన సభ్యులు సాంబశివరావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పర్యాటక శాఖా ఛైర్మన్ నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ముఖ్య నేతలు పుష్ప గుచ్చాలు అందజేసిన సాదర స్వాగతం పలికారు.





## మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపేట: ఎమ్మెల్యే

### రూ.3.80 కోట్ల మెప్మా రుణాల చెక్కులు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్ : మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్యాలయంలో వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం రుణాలు అందిస్తుందన్నారు. తదుపరి ప్రతిభ కనపరిచిన అర్విలకు ప్రశంసా పత్రం అందజేశారు. ముందుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే మాలకొండ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, సీఎంఎం కొండయ్య, కూటమి మహిళా నాయకురాలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

### - కేక్‌ను కట్ చేసిన దామచర్ల నాగసత్యలత -



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని గుంటూరు రోడ్డులో టిడిపి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడులకు ముఖ్య అతిథిగా దామచర్ల నాగసత్యలత హాజరైయ్యారు. తెలుగు మహిళలు మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. ఈ వేడుకల్లో తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బిజేపి మహిళా నేతలు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి : దామచర్ల నాగసత్యలత





## రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### ప్రతిభామూర్తులకు ఆత్మీయ సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం సాంస్కృతిక కార్యక్రమాల 93వ నెల మార్చి 2025 కార్యక్రమాల అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ముందుగా మహిళ గురించి ఏర్పాటు చేసిన పాటల పోటీలలో గాయని గాయకులు పాడిన గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. సేవారంగంలో, విభిన్న రంగాల్లో ప్రతిభా మూర్తులు అయిన మహిళామణులకు ఆత్మీయ పురస్కారం ఇచ్చారు. పురస్కార గ్రహీతలు మహిళా ఉద్యమ నేత శ్రీమతి తేళ్ల అరుణ, బొమ్మరిల్లు నిర్వాహకురాలు రాజ్యలక్ష్మి రంగుల ఆర్ట్ గ్యాలరీస్ రంగుల సంధ్య, హక్కుల కోసం పోరాడే బోను దుర్గ, పత్రిక విలేఖరిగా, స్కూలు నిర్వాహకురాలిగా రెండు పాత్రలు పోషిస్తున్నటువంటి కుమారి మాధురి లీనాకుమారి, ప్రముఖ న్యూస్ రీడర్ అక్కరపాటి పద్మావతి, ఆరోగ్యానికి సంబంధించినటువంటి అవేర్నెస్ క్యాంపులు నిర్వహిస్తున్నటువంటి ఇంద్రజ్యోతిను జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం వారు ఆత్మీయ పురస్కారాలు చేశారు. ఈకార్యక్రమంలో దామచర్ల నాగ సత్యవతి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. నాగ సత్య లత మాట్లాడుతూ 92నెలలుగా ప్రతినెలా కార్యక్రమం చేస్తున్న రంగభూమి కమిటి వారికి అభినందనలు అని తెలిపారు. అలాగే యం.ఎల్.ఏతో మాట్లాడి కళాకారుల కాలిని ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ రంగభూమి సంఘం వారు చేసే ప్రతి కార్యక్రమంలో కూడా నన్ను ఇన్వాల్వ్ చేయటం నాకు ఎంతో సంతోషంగా ఉందని,కళాకారులకు సంబంధించినటువంటి సహాయ సహకారాలు చేయటానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన నేతృత్వంలో మేము సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. అనంతరం పాటల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా అంగలకుర్తి ప్రసాద్ ధేనువుకొండ సుబ్బయ్య, వాకా సంజీవరెడ్డి, కె.వి.రంగా రావు, అదిపూడి నరేంద్ర, బెబి రాణి, జాలాది మోహన్ ఏల్చూరి అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంత సమాజానికి మహిళలే స్ఫూర్తి



**మొదటి పేజీ తరువాయి** మహిళలు లేకపోతే సమాజం అంధకారమవుతుందని అన్నారు. కుటుంబంలో పిల్లలను పెంచడం, ఇంటిని నిర్మించడంలో, మహిళలు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. మహిళలు స్వయం సాధికారత సాధించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. దీపం పథకం కింద గ్రామీణ ప్రాంత మహిళకు గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ అన్నారు. కలెక్టర్ జే.వెంకటమురళి మాట్లాడుతూ మహిళల హక్కులు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదికగా మారిందని అన్నారు. తమ జీవితాల్లో విజయం సాధిస్తూ, ఇతర మహిళల జీవితాల్లో వెలుగులు నింపి వారిని విజయ తీరాలకు నడిపిస్తున్న మహిళలను గౌరవించడం మన బాధ్యత అని గుర్తుచేశారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ జిల్లా ఎస్సీ తుషార్ డూడి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, జిల్లా వైద్య అధికారి విజయమ్మ, సర్వశిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి ఆర్‌డిఓ రామలక్ష్మి, బుడా చైర్మన్ రాజశేఖర్ బాబు, తాసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత ప్రభుత్వ లక్ష్యం






**మొదటి పేజీ తరువాయి** తయారు చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికలోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో నవం బర్ నుండి 80 లక్షల మంది మహిళలకు 35 వేల కోట్లు సంక్షేమ పథకాలు అందించడానికి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నా రని తెలియజేశారు. సంవత్సరానికి మూడు ఉచి తం గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 65లక్షల మందికి పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 9వేల కోట్లతో తల్లికి వందనం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 592 స్వయం సహాయక సంఘాలకు 13.6 కోట్ల మెగా చెక్కును మంత్రులు మహిళలకు పంపిణీ చేశారు. పి.ఎం.ఈ.జి.పి కింద 75 స్వయం సహాయక సంఘాలకు 1.95 కోట్ల చెక్కును మహిళలకు మంత్రులు అందజేశారు. రేపల్లె మెప్మా ద్వారా 169 స్వయం సహాయక సంఘాలకు 13.5 కోట్ల రూపాయల చెక్కును మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది మహిళలను రాష్ట్ర మంత్రులు సన్మానించారు.


ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ, నెడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్‌బాబు, జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్నింటా గౌరవం




- ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు
- వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు
- మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45 శాతం రాయితీలిస్తాం
- మహిళల రక్షణ కోసం శక్తి యాప్
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
- ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్ని కాన్పులైనా ప్రసూతి సెలవులు
- మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మార్కాపురంలో మహిళలతో సీఎం చంద్రబాబు ముఖాముఖి













మార్కాపురం, మేజర్‌న్యూస్: జనాభా సమతుల్యత గురించి ముఖ్యమంత్రి కొంత కాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎక్కువ మంది పిల్లలను కనండని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల్ని కనకపోవడం వల్ల, మితిమీరిన జనాభా నియంత్రణ వల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురవుతున్న సమస్యలను ఆయన పదేపదే గుర్తు చేశారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను తొలగించారు. ఈ మేరకు చట్టంలో మార్పులు చేశారు. పిల్లల్ని కనిపెంచే విధానాలను ప్రోత్సహించాలని ఈరోజు మరో కీలక నిర్ణయం ప్రకటించారు. సాధారణంగా ప్రతి మహిళా ప్రభుత్వ ఉద్యోగినికి రెండు కాన్పులకు ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుందని, ఆరు నెలల చొప్పున జీతంతో కూడిన సెలవులు ఉంటాయన్నారు. అయితే ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని చెపుతున్న ముఖ్యమంత్రి దాన్ని ప్రోత్సహించేందుకు ఇకపై ఎంతమంది పిల్లల్ని కన్నా అన్ని కాన్పులకూ ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ఇది అమల్లోకి వస్తే ఎన్ని కాన్పులు జరిగినా అన్నింటికీ ఆ ఉద్యోగినికి ప్రసూతి సెలవులు లభిస్తాయి. ఉమెన్స్‌డే రోజు సీఎం వారికి ఉపయోగకరమైన నిర్ణయాన్ని వారి కోరిక మేరకు ప్రకటించారు.











## వివిధ సంస్థలతో ఎంవోయులు, పలు పథకాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**వివిధ సంస్థలతో ఎంవోయులు కుదుర్చుకోవడంతో పాటు పలు పథకాలు, కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.**

1. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హెూటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025-26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది.

2. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు.

3. చేనేత రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు.

4. 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు.

5. 'మహిళలకు మహిళల కోసం మహిళల చేత' కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగించుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు. ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు.

6. 7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది.

7. 1.43 లక్షల మంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద



రూ.1,826.43 కోట్లు, స్త్రీ నిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు.

8. డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల విక్రయాలకు ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు వ్యాపార శిక్షణ అందించడంపై క్యాటలిస్టు మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటుంది.

9. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదే విధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవల్మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

10. చిన్న తరహా హెూటల్ వ్యాపారంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించడానికి గాటోస్ కేఫ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనకు ఉపయోగం కలగనుంది.

11. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హెూమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గృహెూపకరణ మరమ్మతులు వంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు.

12. రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా రాపిడోలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ-బైక్‌లు, 240 ఈ-ఆటోలు ఉన్నాయి.

13. నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. తద్వారా డ్వాక్రా మహిళలకు ఉపాధి లభిస్తుంది.

14. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది.

15. ఆశావర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశావర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

16. పిఎం - విశ్వకర్మ పథకం ద్వారా 1000 మంది మహిళలకు ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది.

# మహిళల సేవలు వెలకట్టలేనివి: కలెక్టర్



రేపల్లే, మేజర్‌న్యూస్: మహిళల సేవలు వెలకట్ట లేనివని జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఎంసీఏ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల కోసం 1980లో అమెరికాలోని న్యూయార్క్ లో ఉద్యమం చేశారని తెలిపారు. 1975 మార్చి 8వ తేదీ నుండి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆమోదించిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని గుర్తు చేశారు. లింగ వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేసే దిశగా మహిళలు పురోభివృద్ధి చెందారని తెలిపారు. మహిళలకు పూర్తిస్థాయి భద్రత, ఆరోగ్యం ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించబడుతున్నాయని చెప్పారు. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు మహిళా శక్తిని గౌరవించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్కాపురంలో నిర్వహిస్తున్నారని జిల్లాలో రేపల్లెలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ మేరకు మహిళలకు జిల్లా వ్యాప్తంగా అందుతున్న వివిధ పథకాలను వివరించారు. జిల్లాలో 1885 అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళలకు ఆరోగ్య రక్షణతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. 5740 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందిస్తుండగా 8000 మంది పైచిలుకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 3,40,000 స్వయం సహాక సంఘాల ద్వారా గ్రూపులో అందిస్తూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారంతో మహిళలు బలోపేతం కావాలని సమసమాజ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మేరకు అంతర్జాతీయం మహిళా దినోత్సవ శుకాంక్షలు తెలిపారు.

# ఐలవరం నివాసి అద్భుత సృష్టి

## బంగారంతో ఛాంపియన్స్ ట్రోఫీ కప్ తయారీ






భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఈ ఏడాది జరుగను న్న అంతర్జాతీయ క్రికెట్ వన్డే ఇంటర్నేషనల్ ఛాంపియన్స్ ట్రోఫీ కప్ ను మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన స్వర్ణకారుడు మాచర్ల వీరేంద్ర బంగారంతో తయారు చేశాడు.అతనికి క్రికెట్ పట్ల ఉన్న అపేక్షతో 1.60 గ్రాముల బంగారంతో ట్రోఫీకి సంబంధించిన కప్పు,బ్యాటు,పిచ్,మరియు వికెట్లను తయారుచేసి క్రికెట్ ప్రేమికులను ఆకర్షించాడు. ఆదివారం జరగనున్న ఫైనల్ మ్యాచ్ సందర్భంగా క్రికెట్ ప్రేమికులను కనువిందు చేసేందుకు ఆదివారం ఆవిష్కరించినట్లు వీరేంద్ర తెలియజేశారు.స్వర్ణకారుడు వీరేంద్ర గతంలో కూడా ఐపీఎల్ కు సంబంధించిన ట్రోఫీని,అదేవిధంగా చేనేత కార్మికుల మగ్గం నాడి,రాట్నం,పోలీస్ టోపీ,లాఠి,మరియు వ్యవసాయ పరికరాలై న బండి,ఎడ్లు,నాగలి వంటివి తయారుచేసి ప్రజల మన్ననలు పొందారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోపీని తయారుచేసి ఇండియా జట్టు ట్రోఫీని గెలవాలని మాచర్ల వీరేద్ర ఆకాంక్షిస్తున్నట్లు విలేకరులకు వివరించారు.

# శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రతిష్ఠ పూజలు ఉత్సవాలు సందర్భంగా మూడవరోజు శనివారం వివిధ రకాల పూజలు అభిషేకాలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రణయం, కుంభ ఆరాధనం, ఉక్తహెూమములు, క్షీరాదివాసం, జలాదివాసం, ఆదివాస హెూమములు నిర్వహించి అనంతరం విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి తదుపరి ధ్వజస్తంభంనకు ప్రత్యేక పూజలుచేసి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ప్రభూతి బలిహరణ పూజలు నిర్వహించి తదుపరి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి వేదపండితులు, ఉభయదాతలు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు, భక్తుల గోవిందనామస్మరణల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఉభయదాతలు, పలువురు ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బహుమతులు ప్రధానం చేసిన చందోలువాసి



బాపట్ల మేజర్ న్యూస్: హైదరాబాదు నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో తమ శక్తి ని చాటిన మహిళలకు నక్షత్రం బహుమతులు ఛందోలు గ్రామ వాసి, గన్ పంతులు కుమారుడు అరఫత్ తమ సంస్థ రిఖా వ్యాలీ ఆధ్వర్యంలో అందజేసి తమ ఘనత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు నిజామ్ బహుమతులు అందజేశారు. బాపట్ల ఖ్యాతి జంట నగరాల్లో కూడా తెలియచేయటంతో దశ దశల బాపట్ల ఖ్యాతి ఉప్పొంగుతుంది.వివిధ రంగాల్లో ప్రతిభావంతులు గా ఉన్నా మహిళలను గుర్తించి వారకి అందిస్తున్న అవార్డ్స్ ప్రదానోత్సవంలో భాగంగా నటన రంగానికి చెందిన ప్రముఖ యాంకర్ అనసూయ, కథనాయికీ హెబ్బ పటేల్ కూ అవార్డు ఇచ్చారు.

# నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## సీఎం చంద్రబాబుకు గొట్టిపాటి లక్ష్మి వినతి





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. మార్కాపురం పర్యటనకు శనివారం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకొని దర్శి నియోజకవర్గంలో సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. ముఖ్యంగా వెంకటాచలం పల్లి టు దొనకొండ రహదారి చాలా అవసరమని ఈ రోడ్డును సింగల్ లైన్ టు డబల్ లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ఆమె కోరారు. సుమారు 12 కిలోమీటర్లు పొడవున్న ఈ రోడ్డు అభివృద్ధికి 50 కోట్లు నిధులు అవసరం అవుతాయని ప్రాథమిక అంచనాలు అధికారులు తయారు చేసారని డాక్టర్ లక్ష్మి సీఎంకి తెలిపారు. దొనకొండ టు దర్శి మండలాల ను చేరుకునేందుకు ప్రజలకు ఈ రోడ్డు అభివృద్ధి ద్వారా సాధ్యమవుతుందని ఆమె వివరించారు. అంతేకాక విజయవాడ, పొదిలి, వినుకొండ వంటి ప్రధాన పట్టణాలకు చేరుకునేందుకు కూడా ఈ రహదారి అవసరమని ఆమె వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు అని, ఈ సందర్భంగా సియంకి డాక్టర్ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. దర్శి అభివృద్ధిలో వెంకటాచలంపల్లి టు దొనకొండ రెండు లైన్ల రహదారి ఒక మలుపు రాయని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమురు నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్,హౌసింగ్, విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తొలి విడత రూ 11 కోట్ల రూపాయలతో 64 పనులు చేపట్టగా మరి కొన్ని పనులు మిగిలిపోయాయని అధికారులు వాటిపై దృష్టి సారించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రెండో విడత మంజూరయ్యే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని, గ్రామాల్లో డొంకరోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలన్నారు.గృహ నిర్మాణ శాఖ అధికారులతో నియోజకవర్గంలో జరుగుతున్న గృహ నిర్మాణాలు, బిల్లుల చెల్లింపు,నూతన గృహాల మంజూరు వంటి విషయాలపై హౌసింగ్ అధికారులతో చర్చించారు. నియోజకవర్గ గ్రామాల్లో విద్యాశాఖ పరంగా తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ద్వారా పాఠశాలల ల్లో కొన్ని చోట్ల కలిగే ఇబ్బందులు గురించి మండల విద్యాశాఖ అధికారులతో చర్చించారు.పాఠశాలల తొలగింపు చర్యలు తీసుకోవద్దని అందుకు సంబంధించిన వివిధ విధానాల గురించి తమతో చర్చించాలన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలకు అనుగుణంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.సమావేశంలో పంచాయతీరాజ్ అధికారులు, హౌసింగ్,విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీభ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.చరిత్రపటల్లో ప్రాముఖ్యత సంతరించుకుని భక్తులను విశేషంగా అలరిస్తూ శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ భ్రమరాంభ సమేత శ్రీమల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 9న ధ్వజారోహణ,10న పుష్ప సేవ,11న పొన్నమాను సేవ,12న జగజ్ జ్యోతి,ఎదురు కో ల,స్వామి వారి కళ్యాణం జరుగుతుంది.13వ తేదీన కళ్యాణ మల్లేశ్వరుని దివ్య రథోత్సవం,రాత్రి 10 గంటలకు శ్రీకృష్ణ రాయబారం పూర్తి నాటకం,14న రాత్రి గం 7 గంటలకు కూచిపూడి నృత్యం,గం 9 లకు ధ్వజావరోహణ,గం 10 లకు భక్త చింతామణి పూర్తి నాటకం,15న స్వామివారి పవళింపు సేవ జరుగుతుంది. రథోత్సవం ను తిలకించేందుకు రాష్ట్రం లోని,ఇతర రాష్ట్రాలలోని ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేస్తారు.బ్రహ్మోత్స వాలు ప్రారంభం నుండి దేవాలయ ట్రస్టీలు కొడాలి లక్ష్మి కాంతారావు,రామశాస్త్రి, శంకరరావు, పానకాలరావు, దేవాలయ కార్య నిర్యాహణాధికారి శనగవరపు కుమారస్వామి ల పర్యవేక్షణ లో జరుగనున్నాయి.

# మహిళల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తా



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలుగు మహిళ, టైలరింగ్ శిక్షణ మహిళల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి, సీనియర్ తెలుగు మహిళలను సన్మానించారు. మహిళా సాధికారత, స్వావలంబన దిశగా ప్రభుత్వ కార్యక్రమాల ప్రాముఖ్యతను ఎమ్మెల్యే తెలియజేశారు. మహిళల భవిష్యత్తు అభివృద్ధికి తగిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్:మహిళలు ఆర్థిక, సామాజికంగా స్వావలంబన దిశగా ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి దశ దిశ నిర్దేశించే విధంగా ఎదగాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.ఉమా మహేశ్వరి అన్నారు యుటిఎఫ్ కనిగిరి ప్రాంతీయ కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. పామూరు మండల ఎంఈఓ జి.కరుణ కుమారి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను సాధించుకొనుటకు కృషి చేయాలన్నారు. మహిళలు తలచుకుంటే సమాజంలో మార్పును సాధించవచ్చని దేశఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర శ్లాఘించదగినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాతపాడు బి.ఇందిరా, నేరేడుపల్లి హెచ్ఎం అంజనీదేవి, కే.పద్మావతి,యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, వి.మాలకొండారెడ్డి, జి.స్వప్న, బషీరున్నిసా బేగం, కె.భ్రమరాంబ, శ్రీధరమ్మ, హైమావతి, ఉషారాణి, నాగమణి, జుబేదా, కె.ప్రసన్న, ఝాన్సీ, ఈశ్వరమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్కె కాజా రహమతుల్లా, జిల్లా కార్యదర్శి టి.రమణారెడ్డి, ఏం.పోతులూరయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రాము, కె.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ కనిగిరి మండల అధ్యక్షులు బి.మల్లిఖార్జున, ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహం, ఏసుబాబు, రమేష్, టీవీ సుబ్బారెడ్డి, బి.మాల్యాద్రి, ఎస్కె జిలాని బాషా, యం.బ్రహ్మయ్య, నాలుగు మండలాల కార్యదర్శులు కోశాధికారులు, యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## జార్జి కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జార్జి విద్యాసంస్థల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్, ప్రముఖ గైనకాలజిస్ట్ బాలాజీ హాస్పిటల్స్ డాక్టర్లు సుధీర్, ప్రియదర్శిని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు తమ సందేశంలో ఎంతో మంది మహిళా మణులు గురించి వారు చేసిన గొప్ప పనుల గురించి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు.

## లయోలా పబ్లిక్ స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మార్కాపురం, మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక లయోలా పబ్లిక్ స్కూల్లో శనివారం అంత ర్జాతీయ మహిళా దినోత్సవమును స్కూల్లో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా పి.ఏ.విజయ రత్నకుమారి, (ఇన్చార్జి ఎస్టీఓ) గోళ్ళ వరలక్ష్మి, (వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, మల్టిపుల్) డాక్టర్ అన్నా స్ఫూర్తి (ఎం.డి హోమియో)కుమారి దీప్తి (మిస్ తెలంగాణ) శ్రీమతి పి. అరుణ( ఎక్స్ ఎం.పి.పి) వీరారెడ్డి (రిటైర్డ్ ప్రొఫెసర్)యం. చంద్రశేఖర రెడ్డి (జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్) ప్రభాకర్ రెడ్డి (ఇంగ్లీష్ టీచర్ జెడ్.పి.హెచ్. ఎస్) పి.వెంకటరెడ్డి (లయోలా కరస్పాండెంట్) వీరందరూ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు.

## బిబిహెచ్ హైస్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బండ్ల బాబయ్య హైస్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు మీ ఉన్నతి కోరి చదివిస్తున్నారన్నారు. ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. గుంటూరు పుష్పలత (హిందీ) విజయలక్ష్మి (తెలుగు) గంజిమల సుచరిత, పేరిశెట్ల పూజిత, బట్ట లావణ్య (కంప్యూటర్) గంట వెంకటేశ్వరమ్మ, వెదుళ్ళమ్మ (స్వీపర్) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ కొత్త వాసు, అనుమాలశెట్టి సురేష్ బాబు రోటరీ క్లబ్‌ప్రెసిడెంట్, ఊటుకూరు లక్ష్మణస్వామి, కార్యదర్శి, డాక్టర్ కారంచేటి శివరామకృష్ణ చల్లా వాసుదేవరావు కరస్పాండెంట్, పాలపర్తి బాలసుబ్రమణ్యం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా ఉద్యోగులకు అన్నీ విధాలుగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని సంఘ భవనం నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులంతా కలిసి కేక్ కట్ చేసుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 50మంది మహిళాఉద్యోగులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్ కోశాధికారి రంగారెడ్డి, జిల్లా సహాధ్యక్షుడు మసూద్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్వీ రమణారెడ్డి శ్రీనివాస్ యాదవ్, భూపాల్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

## భాష్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక రచ్చమిట్ట సెంటర్‌లో గల భాష్యం పబ్లిక్ స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా, వినూత్నంగా జరిగాయి. ప్రిన్సిపాల్ జయకృష్ణ అధ్యక్షతన పాఠశాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విద్యార్థులను మహిళలందరు ఆశీర్వదించారు. ప్రిన్సిపాల్ జయకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మహిళా ఉద్యోగులేనని, స్త్రీలు లేనిదే ప్రపంచ మనుగడ శూన్యమని స్త్రీలను కొనియాడారు. స్త్రీల మీద అరాచకాలు తగ్గాలంటే స్త్రీ శక్తి విలువను విద్యార్థి స్థాయి నుండే పిల్లలకు తెలియజేయాలని, అందుకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సిబ్బంది తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుక



పంగులూరు, మేజర్‌న్యూస్:మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందుతూ, మగవాళ్ళకి దీటుగా ముందుకి సాగాలని రాష్ట్ర బిజెపి ఆర్ డి జె కె బంగారు బాబు అన్నారు. మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, శ్రీ విశ్వకర్మ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని రేణింగివరంలోని బ్రహ్మంగారి దేవస్థాన ప్రాంగణంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఆర్డీజే కే బంగారు బాబు, అద్దంకి నియోజకవర్గ బీసీ సంఘ కన్వీనర్ సామ్రాజ్యం, సింగరకొండ సత్రం అధ్యక్షులు కనక రత్నాచారి, బాపట్ల సంఘ ప్రధాన కార్యదర్శి వెంకటాపూరం ఆచారి, మండల నాయకులు మచ్చు వెంకటేశ్వర్లు, తక్కెళ్ళ పాటి రామకృష్ణ, చేబ్రోలు రవిచంద్ర చారి, తక్కెళ్ళ పాటి నాగేంద్ర ప్రసాద్, బొల్లాపల్లి శ్రీనివాసరావు, అద్దంకి టౌన్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, సెక్రటరీ అప్పయ్య మహిళలు, పలువురు సంఘీయులు పాల్గొన్నారు.

## వినియోగదారుల రక్షణసమితి ఆధ్వర్యంలో ..



పొదిలి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వినియోగదారుల రక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక దర్శి రోడ్డులోని ఎస్వీ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ సమితి ఉపాధ్యక్షులు అపర్ణ, ఉపకార్యదర్శి షకీలా, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ, ఆసిఫాలకు పూల మాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పొదిలి వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు ధర్నాసి రామారావు మాట్లాడారు. కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు కరిముల్లా బేగ్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి: సిపిఎం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక సమస్యలపై వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఎనిమిదో తేదీ నుంచి 17 వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం వెలిగండ్ల మండలం రామలింగాపురం గ్రామం బీసీ కాలనీ ఏరియాలో సిపిఎం పార్టీ బృందం, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక సమస్యల మీద అధ్యయనం చేసి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగినది. అనంతరం మాలకొండయ్య మాట్లాడుతూ సమస్యల మీద ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లటానికి కృషి చేస్తామని వారన్నారు. బీసీ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు కమ్ముకున్నాయని ,డ్రైనేజీ లేక ,వీధిలైట్ లేక ఇబ్బంది పడుతున్నామని బృందం దృష్టికి చెప్పటం జరిగింది. ఈ సమస్యల మీద మండల ఎంపీఈఓ అర్జిఓ ఒంగోలు అన్నమ్మ, పంచాయతీ సెక్రటరీ విజయభాస్కర్‌రెడ్డితో బృందం ఫోన్లో మాట్లాడగా వెంటనే చిల్లచెట్లు తొలగించి, సైడ్‌కాలువలు తీపించి, వీధిలైట్లు ఏపిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల కార్యకర్తలు రాయల రమాదేవి, కాకర్ల ధనలక్ష్మి, కాకర్ల నాగేశ్వరి, మల్లెల దేవమ్మ, గంధం వెంకటలక్ష్మి, గంధం రవణమ్మ గంధం ప్రసాదు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా పి-4 సర్వే చేయాలి: ఆర్డీవో



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం-1 సచివాలయంను చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో అన్ని విషయాలు తప్పక పొందుపరచాలని, ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలనీ, పి-4 సర్వే విషయం నిష్పాక్ష పాతంగా జరగేలా చూడాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.రాజేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి ఆదేశాలతో మంచినీటి బోరు ఏర్పాటు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సజ్జాపురం గ్రామంలో మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న ఎస్సీ కాలనీ మరియు ఓసీ కాలనీ దగ్గర మంచి గొట్టిపాటి ఆదేశానుసారం స్థానిక టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ కంచేటి మురళి మరియు గ్రామ సర్పంచ్ దుడ్డు రవికుమార్ మంచినీటి బోర్లు ఏర్పాటు చేశారు బోరు ఏర్పాటు వల్ల తమ కాలనీలలో మంచి నీటి కొరత తీరిందని ఈ సందర్భంగా కాలనీవాసులు మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆస్తులు, ప్రాణాలు పోయినా పార్టీ జెండాను వదల్లేదు

- నాయకులు పార్టీ మారినా ఉక్కు సంకల్పంతో కార్యకర్తలు
- పార్టీ శ్రేణులను తీవ్రంగా వేధించిన వైకాపా ప్రభుత్వం
- ప్రాణాలకు తెగించి పోరాడిన కార్యకర్తలకు కాకుండా వైకాపా నేతలకు పనులు చేయాలా
- సంక్షేమ పథకాలు అందరికీ ఇస్తాం
- పనులు, గౌరవం మాత్రం మా కార్యకర్తలకే ఇస్తాం
- మార్కాపురం జిల్లా చేస్తా, వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేస్తా
- నియోజకవర్గ కార్యకర్తల సమీక్షలో సిఎం నారా చంద్రబాబు నాయుడు






మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆస్తులు పోయినా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జెండాను 43 ఏళ్లుగా భుజాన వేసుకుని మోస్తున్నారని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు మాత్రం ఉక్కు సంకల్పంతోనే పార్టీతోనే ఉన్నారని తెలిపారు. ఇబ్బందులు పెడితే చెల్లాచెదురు అవుతామని మొన్నటి ఎన్నికల్లో ప్రత్యర్థులు చాలా ఇబ్బందులు పెట్టారని, అయినా భయపడకుండా నిలబడి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. పార్టీ విజయం వెనక కార్యకర్తల కష్టం ఉందన్నారు. మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు కార్యక్రమం అనంతరం నియోజకవర్గ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

### వెలుగొండను పూర్తి చేస్తా..మార్కాపురం జిల్లా చేస్తా

మార్కాపురం నియోజకర్గం టీడీపీకి ఏకపక్షంగా గెలిచే నియోజకవర్గం కాదు. ఒకసారి గెలుస్తున్నాం.. మరోసారి ఓడిపోతున్నాం. అలా కాకుండా ప్రతిసారీ గెలుచుకునేలా చేసే మీ చేతుల్లో, ఎమ్మెల్యే చేతుల్లోనే ఉంది. మార్కాపురంను జిల్లా చేస్తా, వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తా. ఆ అవకాశం నాకు భగవంతుడు కల్పించాడు ఇచ్చాడు. పోలవరం నుంచి నీళ్లు బనకచర్లకు తీసుకొస్తాం. కృష్ణా నీళ్లు, గోదావరి నీళ్లు తీసుకునే అవకాశం ఒక్క వెలిగొండకే ఉంది. ఇన్ని మంచిపనులు చేసినప్పుడు మార్కాపురంలో శాశ్వతంగా ఎందుకు గెలవకూడదన్నారు.

### ప్రజల సమస్యలు తీర్చడానికి రాజకీయాల్లోకి రావాలి

'పర్యటనలకు వెళ్లిన సమయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నాను. మొన్న జీడీ నెల్లూరులో ఇప్పుడు మీతో సమావేశయ్యాను. అందరికీ పార్టీనే సుప్రీం. పార్టీ చేసిన నిర్ణయాన్ని రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి నాయకత్వం వరకు పాటించాలి. గతంలో ఎన్నోపార్టీలు వచ్చాయి.. కనుమరుగు అయ్యాయి. కానీ 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని టీడీపీ నిలబడింది. ఇలాంటి గౌరవం ఏ పార్టీకీ దక్కదు. కేంద్రంలో మూడు సార్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించాం. ఒక ప్రాంతీయ పార్టీకి అధినేతగా ఉండి ఎన్టీఆర్ దేశ రాజకీయాలను శాసించారు. రాజకీయాల్లోకి తిట్టుకోవడానికి, దూషించుకోవడానికి రాకూడదు.. పాలనలో పోటీపడి ప్రజల సమస్యలు తీర్చి జీవనప్రమాణాలు పెంచడానికి పని చేయాలి. పార్టీ శ్రేణులను గత ప్రభుత్వం శత్రువుల మాదిరి వేధించింది. ఎవరు తప్పుచేసినా ప్రజాకోర్టులో దోషులుగా నిలబడతారనేదానికి మొన్నటి ఎన్నికలే నిదర్శనం అన్నారు.

### ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన అవసరం

2024 ఎన్నికల సమయంలో నేను వేసిన ప్రతి అడుగు పార్టీ సునాయాసంగా గెలవాడానికి పని చేసింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రం కష్టాల నుంచి అధిగమించాలంటే కేంద్రం మద్దతు ఉండాలని నిర్ణయించుకున్నాం. నేను, పవన్ కళ్యాణ్ రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం సాయంతో బయటకు తీసుకొచ్చాం పూర్తిగా కోలుకోలేదు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు, రూ.1.15 లక్షల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లింది. అప్పులు తీర్చాలి.. వాటికి వడ్డీలు చెల్లించాలి. 9 నెలలుగా రాత్రింపగలు కష్టపడితే జీతాలు, పెన్షన్లు ఇవ్వగలుగుతున్నాం. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై శ్రేణులు అవగాహన పెంచుకోవాలి. ఎన్నికలు వస్తూనే ఉంటాయి. ఏ ఎన్నికలో గెలవకపోయినా పరపతి తగ్గిపోయిందని ఎదుటివాళ్ల అసత్యప్రచారం చేస్తారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఎప్పుడూ పోటీ చేయలేదు. 2023లో పోటీ చేసిన 3 స్థానాల్లో విజయం సాధించాం. ఆ ప్రభావం 2024 ఎన్నికల్లో బలంగా చూపించింది. మొన్నటి ఎన్నికల్లో మేం వేసిన ప్రతి అడుగు కలిసొచ్చింది.

### ఉక్కు సంకల్పంతో కార్యకర్తలు

'2004, 2019లో గెలిచి ఉంటే రాష్ట్ర స్థితిగతులు మరో విధంగా ఉండేవి. ఆ రెండు ఎన్నికల్లో అతివిశ్వాసంతోనే ఓడిపోయాం. మీ శరీరంలో ప్రతి రక్తంబొట్టు పసుపురంగుగానే ఉంటుంది. నరనరాల్లో పార్టీపై గౌరవం, సిద్ధాంతాలు జీర్ణించుకుపోయాయి. నాయకులు పార్టీ మారినా నా కార్యకర్తలు మాత్రం అడుగు కదపకుండా ఉక్కు సంకల్పంతో ఉంటారు. ప్రజలు మన గురించి ఏం ఆలోచిస్తున్నారో అంచనా వేసుకోవాలి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 2029 ఎన్నికల గురించి ఇప్పటి నుంచే ఆలోచిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనివార్యం. ప్రజలు మనతో ఉంటే ఏమైనా చేయొచ్చు లేదంటే ఇబ్బందులు పడతాం. ప్రజల సమస్యలు పరిష్కారంలో నాయకులు అప్రమత్తంగా ఉండాలి. అప్పెజెప్పిన పనులు సమర్థవంతంగా చేసేవారిని పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.' అని అన్నారు.

### నా చుట్టూ తిరిగితే పదవులు రావు

పార్టీపై విశ్వాసంతో కోటిమంది పార్టీ సభ్యులు అయ్యారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా కూడా మీతో మాట్లాడొచ్చు...కానీ ఆ ఆప్యాయత, అనుబంధం కనబడదు. మిమ్మల్ని ఎదురుగా చూస్తూ మాట్లాడుతుంటే నాకు సంతోషంగా ఉంటుంది. బీసీలు, మాదిగలు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి పైకి తీసుకొచ్చింది టీడీపీనే. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి. నా చుట్టూ తిరిగితే పదవులు రావు. మొహమాటం లేకుండా చెప్తున్నా...క్షేత్రస్థాయిలో పనిచేసి ఫలితాలు సాధించే వారిని నేరుగా గుర్తు పెట్టుకుంటా. త్వరలో వాట్సాప్ విధానం తీసుకొస్తాం...అందులో ఎమ్మెల్యే, ఎంపీ కాకుండా నేరుగా పార్టీకి పనిచేసిన వారు కూడా మీ ప్రొఫైల్ గురించి చెప్పుకోవచ్చు. నిర్ణయం మాత్రం పార్టీ అధ్యక్షుడిగా, కుటుంబ పెద్దగా నాదే ఉంటుంది. నాయకులు మీ కుటుంబం, బంధువులను చూసుకుంటే నిజమైన కార్యకర్తలను ఎవరు చూసుకుంటారు?

### కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయవద్దు

వైసీపీ నేతలతో లాలూచీ పడితే ఊరుకునేది లేదని ఇటీవలే చెప్పాను. దీనికి వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారు. మీ పార్టీతో మా పార్టీ నేతలు లాలూచీ పడాలా.. ప్రాణాలు పోగొట్టుకున్న మా కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా.. లాలూచీ పడేవారిపట్ల సహించను. డబ్బులకు లొంగి, కులపిచ్చితోనే వైసీపీ వారికి పనిచేస్తే నిజమైన కార్యకర్త మనోభావాలు దెబ్బతింటాయి. ఎన్డీయే కార్యకర్తలకు పనులు చేయండి. మూడు పార్టీలు కలిసుండాలి. టీడీపీ, జనసేన, బీజేపీ శాశ్వతంగా కలిసుండి రాష్ట్రాన్ని నెంబర్ 1 గా తయారు చేస్తుంది. ఎమ్మెల్యే, ఎంపీ నాయకత్వంపై అభిప్రాయం ఏంటో నివేదిక తెప్పించుకుంటాను. వన్ టైం ఎమ్మెల్యేగా ఉండాలనుకుంటే ఒకసారి చెప్తా... మారకపోతే నిర్ణయాలు తీసుకుంటాను.

# పిఠాపురంలో జనసేన సత్తాను చూపుదాం

- 14న అత్యధిక సంఖ్యలో జనసైనికులు ఆవిర్భావ సభకు తరలిరావాలి
- సభా పోస్టర్‌ను ఆవిష్కరించిన షేక్ రియాజ్, కంది రవిశంకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు జనసైనికులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కంది రవిశంకర్ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని రవి ప్రియ మాల్ ఫంక్షన్ హాల్‌లో ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ 14న జరగబోయే ఆవిర్భావ సభను మనమందరం విజయవంతం చేయాలని కోరారు. ఒంగోలు నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని, మన అధినేత పవన్ కళ్యాణ్‌కి మన మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అలానే జిల్లా జనసేన నాయకులు రవి శంకర్ మాట్లాడుతు దేశం మొత్తం ఇప్పుడు పిఠాపురం వైపు చూస్తుందని, సభకు వెళ్లి వచ్చేదాకా అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాం బాబు, రాయని రమేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# మనోధైర్యంతో మహిళ ముందుకు సాగాలి: దామచర్ల నాగసత్యలత

- జనసేన వీర మహిళా బృందం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- నాగసత్యలత, మేయర్‌ను ఘనంగా సన్మానించిన షేక్ రియాజ్, కంది రవిశంకర్





ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతీ మహిళా మనోధైర్యంతో ముందుకు సాగినప్పుడే విజయం మీ బానిస అవుతోందని దామచర్ల నాగసత్యలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒంగోలులోని రవిప్రియ మాల్‌లోని ఫంక్షన్ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అతిథిగా దామచర్ల నాగసత్యలత, మేయర్ గంగాడ సుజాతలతో ప్రముఖులు హాజరైయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ప్రకాశం జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్‌లు అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం షేక్ రియాజ్ మాట్లాడుతూ పురుషుడి జీవితంలో స్త్రీ పాత్ర ఎంతో కీలకం అని వివరించారు. మహిళా లోకాన్ని గౌరవించినప్పుడే పురుషుల జీవితాలు గొప్పగా ఉంటాయని కంది రవిశంకర్ అన్నారు. నాగసత్యలత మాట్లాడుతూ మారుతున్న కాలంలో స్త్రీ ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. సమస్యలు వస్తే ధీటుగా



ఎదుర్కొనే విజయ తీరాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు రంగాలకు చెందిన మహిళలను సత్కరించారు. వైద్యరంగం నుండి శైలజ స్కిన్ కేర్ ఎండి డాక్టర్ శైలజ, మెడిక్యూర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ జ్యోష్ణ, విద్యారంగం నుండి నారాయణ స్కూల్ కరస్పాండెంట్ మేడం కొల్ల సౌజన్య, న్యాయ విభాగం నుండి నలబ్రోలు సుజాత, సేవా రంగం నుండి కోటేశ్వరమ్మని మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించారు.

## మహిళలు బాలికలు పట్ల వివక్షతలేని సమాజాన్ని రూపొందించాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: మహిళలు బాలికలు పట్లవివక్షతలేని సమాజాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళలపై దాడులు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మహిళా చట్టాల పరిరక్షణ కొరకై కృషి చేయాలని డిఆర్డిఏ వెలుగు ఏ.పిఎం బి.సురేంద్రబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని శనివారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ మహిళ శిశు సంక్షేమ శాఖ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన సమీకృత వ్యూహం (దిశా) బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మార్టూరు మండల సమ్మెక్య కార్యాలయ ఆవరణంలో మార్టూరు మండల సమైక్య కార్యదర్శి కె.దీపికా అధ్యక్షతన వివోలు కు అంతర్జాతీయ మహిళా దినోత్స వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు అభివృద్ధి చెందిన నాడే సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళల పట్ల బాలికల పట్ల వివక్షత చూపించకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి బి.కామేశ్వరరావు, హెల్ప్ అవుట్ రిచ్ వర్కర్లు కే.దుర్గ, ఎం.సామ్రాజ్యం, పిఈ కె గంగ పాల్గొన్నారు.

## మహిళలు పురోగతి సాధించాలంటే సమిష్టి కృషి అవసరం



అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళలు పురోగతి సాధించాలంటే ఒంటరి ప్రయత్నం కన్నా సమిష్టి కృషి తో సాధించవచ్చని ప్రభుత్వం పాఠశాల ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి అన్నారు. పట్టణంలోని గుర్రాల కాలనీ నందు గల అంగన్వాడీ కేంద్రం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను జ్ఞాపకం చేసుకునేందుకు మహిళా దినోత్సవం జరుపుకుంటామన్నారు. అన్ని రంగాలలో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతున్నదన్నారు. న్యాయవాది అనూష మాట్లాడుతూ మహిళల కోసం రూపొందించబడిన చట్టాలను వివరించారు. అనంతరం ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, న్యాయవాది అనూష, అంగన్వాడి కార్యకర్త రమాదేవి, హెచ్ వి వెంకాయమ్మ లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మహిళలు మాట్లా డుతు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ప్రతి మ హిళ విద్యావంతురాలై ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు.ఆట పాటలతో మహిళలందరూ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవై శ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు పొన్నూరు పావని, ఉపాధ్యక్షురాలు పేర్ల శ్రీలక్ష్మి, కార్యదర్శి ఆకుల జయశ్రీ, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు బాపనపల్లి లక్ష్మీ ప్రసన్న,ఉపాధ్యక్షురాలు తూనుగుంట్ల హేమలత, మండల ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి తూనుగుంట్ల దివ్యనందగుప్త, కమిటీ సభ్యులు వక్కలగడ్డ మణికంఠ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం గిద్దలూరు కోర్టు ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యవస్థ నందు స్త్రీలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని వారు కుటుంబంలోనూ మరియు విధి నిర్వహణలోను బాధ్యతలను బ్యాలెన్స్ చేసుకుంటూ విజయ పందాలో కొనసాగుతున్నారని, వారికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, బావి తరాలను క్రమశిక్షణతో తీర్చిదిద్దాల న్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంగం అధ్యక్షుడు పి.శేష శయనా రెడ్డి,సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, కే.హిమ శేఖర్ రెడ్డి, ఎస్.వి.నాగేంద్రబాబు, సిహెచ్ పోలయ్య, వల్లెల వెంకట్రాంరెడ్డి, జూనియర్ న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం.రంగారెడ్డి, జే.రంగ మ్మోహన్, బి.రాజ్ కుమార్ నాయక్, బి. సంధ్యారాణి, ఎన్.అహల్య, కె.విక్రమాదిత్య రెడ్డి, చందాని బాషా, జి.ఆనంద్ కుమార్, ఎంఎస్ రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు, ప్రజలు పాల్గొన్నారు.

### మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయంలో శనివారము నాడు మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫారెస్ట్ టైగర్ నిషా కుమారి హాజరై తొలుత సరస్వతి మాత విగ్రహానికి పుష్పలంకరణ గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆకాశమే హద్దుగా ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించి ఎక్కడ మహిళలు పూజలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా నిషా కుమారి కి కృష్ణం శెట్టిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూరేఖ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విశ్రాంత ఉద్యోగులు బీరం రామిరెడ్డి అధ్యక్షతన మహిళా దినోత్సవ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి, విశ్రాంతి ఉప విద్యాశాఖ అధికారి కాశీశ్వరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు రెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫారెస్ట్ టైగర్ నిషా కుమారి సత్కరించారు.

# మహిళలతో సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే మహిళలతోనే సాధ్యమని పలువురు అన్నారు. శనివారం మండలంలోని అరివేముల గ్రామంలో అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆనందం నవమని చారిటబుల్ ట్రస్టువారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని మహిళాశక్తితోనే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు మహిళలు మగవారితో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని మహిళలను గౌరవించడం ప్రతిఒక్కరి భాద్యత అని మహిళలు భారతదేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, వివిధ హెూదాల్లో పనిచేసి పదవులకు వన్నెతెచ్చారని రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు పైచేయిగా నిరూపించారని తెలిపి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి ఆల్బర్ట్, సర్పంచ్ యస్.రాధా రుక్మిణమ్మ, పలువురు మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపఖజానా అధికారుల సహకారానికి అభినందనలు



అద్దంకి, మేజర్‌న్యూస్: పెన్షనర్ సమస్యలపై చీరాల, అద్దంకి ఉపఖజానా అధికారుల సహకారానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం 2 జిల్లా కార్యవర్గ అధ్యక్షులు రావుల పాపయ్య చౌదరి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా శాఖ -2 జిల్లా కార్యవర్గ సమావేశం అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పెన్షనర్ సమస్యల చర్చించడమైనది. ముఖ్యంగా కుటుంబ పెన్షనర్ లు పుట్టిన తేది నమోదు విషయంలో ట్రెజరీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అందవలసిన అడిషినల్ క్వాంటమ్ పెన్షన్ పొందుటకు సహకరించవలసినదిగా కోరడమైనది. పెన్షనర్ సమస్యలపై చీరాల, అద్దంకి ఉపఖజానా అధికారుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ లు అప్డేట్ కాని పెన్షనర్ ల జాబితాలను అందజేయవలసినదిగా ఉపఖజానా అధికారులను కోరడమైనదని, అదే విధంగా పుట్టిన తేది నమోదు కాని కుటుంబ పెన్షనర్ లు జాబితాలను సంఘ నాయకులకు అందజేయళలసినదిగా ఉపఖజానా అధికారులను కోరినట్లు వివరించారు. మార్టూరు, ఇంకొల్లు, అద్దంకి శాఖలకు ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించారు.ఏప్రియల్ 12న మార్టూరు, 19న ఇంకొల్లు, 26న అద్దంకి శాఖలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. మార్టూరు, అద్దంకి శాఖలకు ఎన్నికల అధికారులుగా యర్రగుంట కృష్ణమూర్తి, యు.వి.గోపాలరావు, తగిరశ వీరాంజనేయులు, టి మురళీధరన్, ఇంకొల్లు శాఖకు ఎన్నికల అధికారులుగా టి. కృష్ణయ్య, యన్ నాగేశ్వరరావు, షేక్ కమాలుద్దీన్ లను నియమించడమైనదన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, అద్దంకి శాఖ అధ్యక్షులు షేక్ మస్తాన్, ప్రధాన కార్యదర్శి టి కృష్ణయ్య, కోశాధికారి మారం కోటేశ్వరరావు, మార్టూరు అధ్యక్షులు షేక్ కమాలుద్దీన్, ప్రధాన కార్యదర్శి యం. చిట్టిబాబు, కోయలమూడి హనుమంతరావు, యన్. నాగేశ్వరరావు, సత్యన్నారాయణ, శర్మ , ఇంకొల్లు శాఖ నుండి యు. వి. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఈఈగా జి.భాస్కరరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా జి భాస్కరరావు శనివారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ పదోన్నతి పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన జి ఆంజనేయులు పదోన్నతి పై బాపట్ల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు. ప్రస్తుత ఇఇ ని కలసి అభినందనలు తెలియజేశారు బాపట్ల డిఇ టి శ్రీనివాస రావు, పొన్నూరు డిఈ శ్యామ్, డివిజన్లోని ఏఇ లు సిబ్బంది.

## నేడు విద్యుత్తుకు అంతరాయం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలో విద్యుత్ లైన్ ల మరమ్మత్తు కార్యక్రమం ఉంది కావున ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది అందరు సహకరించాలని కోరారు బొలగాని.సాయి శ్రీనివాస్ ఏఇ బాపట్ల విద్యుత్ శాఖ.

## ఐదవ రోజు ఉచిత ఆరోగ్య శిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం నేషనల్ సర్వీసెస్ స్కీమ్ లో భాగంగా రేటూరు అప్పాపురం గ్రామాలలో ఐదవ రోజు శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించి రేటూరు అప్పాపురం గ్రామ ప్రజలకు ఉచితంగా డాక్టర్ ఎన్ లక్ష్మి వైద్యము చేసి మందులు పంపిణీ చేశారు. రేటూరు గ్రామపంచాయతీ వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి కాకుమాను మండల ప్రాజెక్టు ఎక్స్టెన్ ఆఫీసర్ రవి బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యి స్త్రీలు అందరూ కూడా అన్ని రంగాలలో రాణించాలని మదర్ తెరిసా, ఇందిరా గాంధీ, సునీత విలియమ్స్ ఇలా ఎందరో మహిళలు ఎన్నో రంగాలలో ప్రావీణ్యం సాధించారు. మహిళామణులు కూడా వారి మాదిరిగా మన దేశ ప్రగతికి ముందుండాలన్నారు. విద్యార్థులు రేటూరు అప్పాపురం గ్రామ వీధులలో ప్లాస్టిక్ ను నిరోధిద్దాం ప్లాస్టిక్ వలన నష్టాలు అనే అంశంపై ర్యాలీగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ డి విజయ్ కుమార్, కే లావణ్య, అధ్యాపక సిబ్బంది డాక్టర్ బి రాజ్ కిరణ్, పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో స్వచ్ఛంద సేవ చేసే మహిళలను రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు తరపున సత్కరించారు. సమాజంలో మహిళల ఉన్నతికి అందరు కృషి చేయాలని కోరారు. మాదాల వీరమ్మ, గుంటపల్లి విజయలక్ష్మి, తన్నీరు అంజనిదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యం.కోటేశ్వరరావు, కార్యదర్శి యం.సాంబశివరావు, కోశాధికారి జి.శ్రీనివాసరావు మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రావి అంక మ్మ చౌదరి, సి.సుబ్బారావు, కే.ఖాజా రావు, సిహెచ్ నాగేశ్వర్రావు, టి.సాంబశి వరావు, వి.శేషుబాబు, షేక్ ఖాజా హుస్సేన్, సభ్యులు, కోవూరు వెంకట శేషయ్య, గుంటుపల్లి చందు, టి. రాజేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు గ్రంథ పాలకురాలు వసంత కుమారి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి హాజరయ్యారు. గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను జిల్లా ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి అభినందించి పూలమాలతో, జ్ఞాపికతో దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నిషా కుమారి మాట్లాడుతూ గిద్దలూరు వాసికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని, పిచ్చయ్య సేవలు ప్రశంసనీయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డిఈవో కాశీశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు మంజారేఖ, రిటైర్డ్ ఉపాధ్యాయులు బీరంరెడ్డి రామిరెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవం



దర్శి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దరిశిలోని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణాధికారి డాక్టర్ సుమన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కపురం మాట్లాడుతూఒకపప్పుడు మహిళను అబలగా మాట్లాడుకున్న మనం, ప్రస్తుత పరిస్థితులో అన్నీరంగాలలో, సబలగా మగవారికి ధీటుగా దేశంలోని విభిన్న విభాగాలకు అధిపతులుగా రాణించి పేరుప్రఖ్యాతులు సంపాదిస్తున్నారని కపరం శ్రీనివాస రెడ్డి మహిళలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీపూజిత, డాక్టర్ రఫీ ప్రసంగించారు. ముందుగా అంఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పరస్కరించుకొని కేక్‌ను కట్ చేసి, సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతాపద్మ, లక్ష్మీపూజిత, శ్రీలక్ష్మీ అనే ఈ ముగ్గురు మహిళా డాక్టర్లను దుశ్శాలువాలతో కపురం శ్రీనివాస రెడ్డి ఘనంగా సన్మానించారు.ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 133 కేసులు పరిష్కారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: హైకోర్టు వారి ఆదేశముల మేరకు గిద్దలూరు కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ జరిగినది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ప్రిసైడింగ్ ఆఫీసర్ వ్యవహరించగా, న్యాయవాదులుగా జి.ఆనంద్ కుమార్, ఎం.పిచ్చయ్య బెంచ్ మెంబర్లుగా వ్యవహరించారు. మొత్తము 133 కేసులు పరిష్కరించారు. 23 సివిల్ కేసులకు 64 లక్షల 51వేల 141 రూపాయలు ,27 క్రిమినల్ కేసులకు 21 లక్షల 60 వేల రూపాయలు, 76 ఎక్సైజ్ కేసులకు 4 లక్షల 75,710 రూపాయలు,5 టెలిఫోన్ పి ఎల్ సి కేసులకు 2300 రూపాయలు, రెగ్యులర్ పిఎల్‌సి కేసులు 2 పరిష్కరించబడినవి. మొత్తము 90 లక్షల 89 వేల 151 రూపాయి పరిహారముగా అందినది.

# సీతారాముల విగ్రహ ప్రతిష్టలో కృష్ణకిషోర్‌రెడ్డి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే సోదరుడు ప్రారంభించడం జరిగింది. బండలాగుడు పోటీలలో పెద్ద కొట్టాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి మొదటి బహుమతి పొందగా రెండో బహుమతి కడప జిల్లా రెడ్డి చెటపల్లికు చెందిన చంద్రబాబు రెడ్డికి, మూడవ బహుమతి బాపట్ల జిల్లాకు చెందిన వీరస్వామి చౌదరి, నాలుగో బహుమతి నంద్యాల జిల్లా జిల్లేళ్లకు చెందిన దినేష్ రెడ్డి, ఐదవ బహుమతిగా కడప జిల్లాకు చెందిన రమేష్ గురివిరెడ్డి లు పొంది విజేతలుగా నిలిచి ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రైజ్ మనీ తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డి, రమణారావు, శేషారెడ్డి, గురుస్వామి రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, ఓబుల్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఆలయ ప్రతిష్ట నిర్వాహకులు, దాతలు, కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాల్లో ర్యాలీ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సిఐ రాంబాబు పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల చీల్ రోడ్డు సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు సమానత్వం కోసం మహిళలు చేస్తున్నటువంటి శ్రమకు గుర్తింపు కోసం మహిళలకు రక్షణ భద్రత ఉండాలని 9011లో ప్రారంభించారని అన్నారు.30 సంవత్సరాల క్రితం బీజింగ్ లో ప్రపంచంలోని అన్ని దేశాల అధినేతలు కలిసి ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించారని అన్నారు. సమాజంలో స్త్రీలు పురుషులు ఇద్దరు కలిసి చేసేటటువంటి శ్రమకు తగినటువంటి గుర్తింపు సమానమైనటువంటి గుర్తింపు ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధించబడుతుందని అన్నారు. అనంతరం మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాపట్ల సర్కిల్ సిఐ హరి కృష్ణ, బాపట్ల రూరల్ సిఐ శ్రీనివాసరావు,టౌన్ ఎస్సై విజయ్ కుమార్, ఎస్సై చంద్రావతి,రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, బాపట్ల కాలేజ్ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె సుబ్బారావు,ఏ పిచ్చయ్య, ఆడే జ్యోత్స్న, డాక్టర్ రాజ కుమారి, భవాని, అరుణ కుమారి, కోమలి బాపట్ల కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ ఆన్స్ కాలేజీలో మహిళా దినోత్సవం వేడుకలు




వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి నందు 8వ తేది శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భ ముగా కళాశాల ఉమన్ ఎంపవర్‌మెంట్ సెల్ భాగము ఆధ్వర్యములో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా ఎం.సుధ, సీనియర్ సివిల్ జడ్జి, ఎస్.కె.రిహా నా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, డా.కె.అనిత, అనిత హాస్పటల్, (చీరాల)విచ్చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి మహిళలు లింగ వివక్షతను పాటించ కుండా విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక రంగాలలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని ఆధునిక సమాజములో ఉన్నత స్థాయిలో పేరు ప్రతిష్టలను పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమానికి డా.జి.ప్రసూన కన్వీనర్‌గా వ్యవహ రించారు. కళాశాల మహిళా సిబ్బందికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో డా.సి.సుబ్బారావు డైరెక్టర్ (ఎఆర్‌డి) ఆర్.వి.రమణ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు, వివిధ విభాగాధిపతులు, మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ముండ్లపాడు రోడ్డు నందు మురుగు నీటి శుద్ధి కేంద్రం నిర్మించుటకు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేతులమీదుగా ఈ నెల 9న ఉదయము 8 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమము గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, గౌరవ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అందరూ హాజరగుదురు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై సదరు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

# రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



కనిగిరి ,మేజర్‌న్యూస్: సిసి రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు .పట్టణంలోని 13వ వార్డు మున్సిపల్ కార్యాలయ వెనుక వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డును మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం లేనిచోట్ల వాటిని గుర్తించి నూతనంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మున్సిపాలిటీ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఉగ్ర స్వాగతం



కనిగిరి, మేజర్‌న్యూస్: మార్కాపురంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సంధర్భంగా హెలిప్యాడ్ వద్ద కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. కనిగిరి నియోజకవర్గం సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

## మహిళా దినోత్సవ వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు తూర్పు గంగవరం సచివాలయంలో .ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు ఎదుగుదలకు కట్టుబడి ఉందని, మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం లాంటి కార్యక్రమాలతోపాటు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సబ్సిడీలను కూడా ఈ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇమ్మానియేలు, కార్యదర్శి అజయ్ కీర్తి, మహిళలు పాల్గొన్నారు

## వెంకటాపురం తండాలో న్యాయ విజ్ఞాన సదస్సు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వెంకటాపురం తండాలో జరిగినటువంటి న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ గ్రామ ప్రజలకు రాజ్యాంగంలోని చట్టాల గురించి, సీనియర్ సిటిజన్స్ కు కావలసిన చట్టాల గురించి, వెల్ఫేర్ యాక్ట్ గురించి, కంపల్సరీ ఎడ్యుకేషన్ ఆక్ట్ గురించి, 14 సంవత్సరముల లోపు పిల్లలు కచ్చితంగా బడికి వెళ్లాలని తెలియజేసారు. పిఓసి ఎస్ఓవి యాక్ట్ గురించి, చెవి, మూగ పిల్లలకు సంబంధించి నటువంటి యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, ఎమ్మెస్ రైడర్ బాబు, బి.రాజ్ కుమార్ నాయక్, జి.ఆనంద్ కుమార్, ఎన్.అహల్య, మహిళా పోలీసు పావని, సచివాలయం స్టాఫ్ రాధిక, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం స్త్రీ: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సృష్టికి మూలం స్త్రీ నేనని, అటువంటి స్త్రీని గౌరవంచాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలును డాక్టర్ లక్ష్మి తెలిపారు. మహిళా శక్తి అపారం. సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారని, టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలుస్తున్నామని, మహిళా సంక్షేమం, భద్రత కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని డాక్టర్ లక్ష్మి అన్నారు.

### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ....



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం క్రొత్త బస్టాండ్ చీలు రోడ్డు దగ్గర గల ఎకో హౌస్ లో బాపట్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, బాపట్ల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళల పాత్ర ప్రాముఖ్యత గురించి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్, బాపట్ల మహిళా సమాఖ్య సంస్థాపకులు డాక్టర్ బి శరత్ బోస్,బాపట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోలా పద్మజ ముఖ్య అతిథులు బాపట్ల జిసిడివో చారులత, సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ, డాక్టర్ మీనా ప్రసంగించారు. స్త్రీలలో స్వయం ప్రతిపత్తి ప్రోత్సహించడం కొరకు వారిచే వివిధ రకములైన స్టాల్స్ ని ఏర్పాటు చేశారు.

### కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ....



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులతో, ఉపాధ్యాయురాళ్లతో కేక్ కట్ చేయడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటలక్ష్మి, పర్వీన్, అంజలి, రేఖ, మంజు, శైలజ, రెహానా, సువర్ణ, కమరున్నీసా, హస్మానా, రషీదా, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వెలుగు కార్యాలయంలో ...



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాగం కొండ రెడ్డి పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి రాచకొండ వెంకట్రావు, ఐ.శ్రీనివాసరెడ్డి, యాతం శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎం.సుజాత, మహిళలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 30 కేసులు పరిష్కారం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రొహిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ లో 2000 సంవత్సరం మే నెల నుంచి గత సంవత్సరం సెప్టెంబర్ నెల వరకు అపరిష్కృతంగా ఉన్న 30 కేసులను శనివారం జరిగిన లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరిగింది ఎక్సైజ్ సీఐ ఏ రవి తెలియజేశారు,కేసుల పరిష్కారం ద్వారా రూ 1, 77,300 లు జరిమానా ద్వారా ప్రభుత్వానికి చెల్లించటం జరిగిందని ఆయన తెలిపారు.

# మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి



కార్యకర్తలు పలు రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలిచినటువంటి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.అనురాధ, ఎలిమెంటరీ స్కూల్ హెచ్‌యం జి.ఎలిసమ్మ, ఎస్‌జిటి టీచర్ ఎస్.పద్మావతిలను ఐటిసి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు, అంగన్వాడి కార్యకర్తలు నాగమణి, ఎలిసమ్మలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు, దర్శిలోని అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

దర్శి, మేజర్‌న్యూస్: మహిళలు అభివృద్ధి చెందితే సమాజ అభివృద్ధి జరుగుతుందని ఐ.టి.సి.కో ఆర్డినేటర్ ఎస్.వెంకటరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటిసి ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ మహిళ అనగానే తల్లి, గృహిణి, ఉపాధ్యాయురాలు, వైద్యురాలు, శాస్త్రవేత్త, రాజకీయ నాయకురాలు, వ్యాపారవేత్త ఇలా జీవితంలోని ప్రతి రంగంలోనూ సక్సెస్‌ఫుల్‌గా నిలిచే ఓ అద్భుతమైన శక్తిగా కనిపిస్తారన్నారు. కుటుంబ సంస్కృతిని నిలబెట్టే, సమాజ అభివృద్ధికి తోడ్పడే కీలక శక్తి మహిళ అని, మహిళల అభివృద్ధి అంటే ఒక్క మహిళ కాదు, మొత్తం సమాజ అభివృద్ధి. మహిళా సాధికారత కలిగితే కుటుంబం, సమాజం, దేశం పురోగమిస్తాయిఅన్నారు. నీ కోసం నువ్వు ముందుకురా, సమాజం నీ వెంట వస్తుంది అన్న మాట నిజమని మహిళలు ప్రతి రంగంలోనూ ముందుకు సాగి, ప్రపంచాన్ని మారుస్తారని తెలియజేశారు. దర్శిలోని అంగన్వాడీ

# ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ టి.సంజీవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ నాయకులు షేక్.మంజూరును ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ టి.సంజీవ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళలు స్వశక్తితో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లడం వలన సమ సమాజస్థాపన సాధ్యమవుతుందన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగని, ఒక స్త్రీ చదువుకుంటే కుటుంబమంతా విజ్ఞానం వెదజల్లుతుందన్నారు. సందర్భంగా మహిళల డాక్టర్లను స్టాఫ్ నర్సులను. మహిళలని, మహిళ కండెంటే టీవిను, వర్కర్స్‌ని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మెర్సీ, డాక్టర్ లావణ్య, డాక్టర్ కళా సంధ్య, డాక్టర్ ఆంజనేయులు, హెడ్ నర్స్ ఎలిజిబెత్, ఆరోగ్య మిత్ర సంగటి మణికుమార్, శేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీసీ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఏబీసీ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు తీర్చిదిద్దటంతో తల్లుల పాత్ర కీలకమని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత స్థితికి తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సమాజం అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పటంలో ఎంతో ఓర్పు, నేర్పు, ఔదార్యం ప్రదర్శిస్తారని అన్నారు. డైరెక్టర్ కాలేషా బాబు మాట్లాడుతూ ప్రకృతిలో పురుషులకు ముందు ఆమె ఉందని ప్రతి ఇంగ్లీషు పదంలో ఉన్న అక్షరాలతో ఉదాహరణలో వివరించారు. విజేతలైన ఉపాధ్యాయులు సుజాత లకు, ఉదయలక్ష్మిలకు బహుమతులు అందించారు.

# మహిళలకు ప్రోత్సాహం మన బాధ్యత: ముప్పలనేని



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బాపట్ల రవాణా శాఖ వాహన తనిఖీ అధికారిణి ఎన్. ప్రసన్న కుమారి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి,కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. నాగ సతీష్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్. ఎన్. రమాదేవి, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారు, వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని అన్నారు. మానం. నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళల శక్తి సామర్థ్యాలను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పించాలి అని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథి ఎన్. ప్రసన్న కుమారి తన ప్రసంగంలో సమాజంలో ఒక మహిళగా తాను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి. ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి అని స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఈ వేడుకలకు కళాశాలలోని ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ మారుతి దేవి,ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ లక్ష్మి లలిత, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ వై. శృతి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు, మహిళ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి బహుమతులు అందజేశారు.

## లోక్‌అదాలత్‌లో 230 కేసులు పరిష్కారం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి కోర్టు భవనముల సముదాయం వద్ద శనివారం జరిగిన లోక్‌అదాలత్ లో 230 కేసులు పరిష్కారమయ్యాయి. వీటి ద్వారా మొత్తం రూ.88,99,573ల నగలు చెల్లింపులు జరిగాయి. సీనియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకటలక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ జే శ్రీశిత ఆధ్వర్యంలో రెండు బెంచీలు ఏర్పాటు చేశారు. ఇందులో ఒరిజినల్ సూటులు 12, ఎగ్జిక్యూషన్ పిటిషన్లు-4, క్రిమినల్ కేసులు-75, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంటు చట్టం కేసులు-11, ఎక్సయిజ్ కేసులు 122, భరణం కేసులు-4, గృహ హింస కేసులు రెండు పరిష్కారమయ్యాయి. లోక్‌అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

## దోర్నాల మండల కన్వీనర్‌గా రమణారెడ్డి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో రెండవ సారి దోర్నాల మండల కన్వీనర్‌గా నియమించిన సందర్భంగా గంట వెంకట రమణారెడ్డిని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు యక్కంటి మల్లారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు వహాబ్ ఖాన్, యడవల్లి నాయకులు వెన్నా పాండు రంగారెడ్డి, ఒంటెరు రమణయ్య, నల్లోబోతుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య మహిళా దినోత్సవం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు పురుషుల తోటి పోటీపడి అన్ని రంగాలలో ముందుకు కొనసాగుతున్నారు అని తెలిపారు. టిడిపి మహిళా నాయకురాలు తోకల భారతి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పెద్దపీట వేసారని తెలిపారు. మహిళలు దేశంలో ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్రపతులు, మంత్రులుగా పనిచేసే దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. అనంతరం తోకల భారతికి వెలుగు సిబ్బంది శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ సచివాలయంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్, తేజ, భవాని, అశ్వని, పద్మ, గాయత్రి, అవంతి, కారుణ్య తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: డాక్టర్ జ్యోత్స్న




ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సుకు చైతన్య స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజి.రవీంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ కె.జ్యోత్స్న ముఖ్యవక్తగా పాల్గొన్నారు. వారు విద్యార్థినిలు గురించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి అన్నారు. చైతన్య స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ రాజకుమారి మహిళా విద్యార్థినిలు తాము ఎంచుకున్న మార్గంలో మంచి విజయాలు సాధించాలన్నారు. జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఉన్న మహిళా చట్టాలను అమలు చేయాలని రోజురోజుకు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని. మహిళా విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాల్లో ముందుండాలని మంచి స్థాయికి ఎదగాలి అన్నారు. డివైఎఫ్ఐ నాయకులు పి.కిరణ్, పి.రాంబాబు, టీ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటనకు భారీగా తరలివెళ్లిన టిడిపి శ్రేణులు



పొదిలి మేజర్‌న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాలకు టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనకు తరలి వెళ్లిన వారిలో మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ రసూల్, జిల్లా కార్యనిర్వక కార్యదర్శి పొల్లా నరసింహారావు, అధికార ప్రతినిధి షేక్ యాసిన్, పులి వెంకటేశ్వరరెడ్డి, తానికొండ వెంకట్రావు,కల్లూరి సోమయ్య, తలమల్ల వెంకట్రావు, వైస్ వెంకటేశ్వర రెడ్డి, టెంట్ హౌస్ రాము తదితరులు ఉన్నారు.

## మెరిసిన శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



కందుకూరు, మేజర్ న్యూస్ : "ఈనాడు" ప్రతిభా పాఠవ పోటీలు నియోజక వర్గ స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీ చైతన్య హైస్కూలు, 'సి' బ్యాచ్ 8వ తరగతి చదువుచున్న షేక్ నజీరా తబస్సుమ్ చిత్రలేఖనంలో మండల స్థాయిలో ద్వితీయ బహుమతి సి బ్యాచ్ 9వ తరగతి చదువుచున్న జి.శ్రీనిధి, చిత్రలేఖనంలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. గురువారం నెల్లూరు లో జరిగిన జిల్లా స్థాయి "ఈనాడు" ప్రతిభా పాఠవా పోటీల్లో సి బ్యాచ్ 9వ తరగతి చదువుచున్న జి .శ్రీనిధి చిత్రలేఖనంలో జిల్లాలో ప్రథమ బహుమతి సాధించింది. మండల జిల్లా స్థాయిలో చిత్రలేఖనంలో ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# మహిళలకు ఆస్తి హక్కులో సమాన భాగం కల్పించింది తెలుగుదేశం: ఎమ్మెల్యే



కందుకూరు, మేజర్‌న్యూస్: మహిళలకు ఆస్తి హక్కులో సమాన భాగం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళాలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కు దక్కుతుందన్నారు. మహిళా సాధికారతకు కృషి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. స్త్రీ లేనిదే జననం, గమనం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు పట్టణంలోని 279 స్వయం సహాయక సంఘాల గ్రూపుల సభ్యులకు సంబంధించి 15.2కోట్ల రూపాయల చెక్కులను కందుకూరు మండలంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 45 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 5.26కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.అనూష, సేర్ప్ ఏరియా కోఆర్డినేటర్ సింహాద్రి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, మురారిశెట్టి సుధీర్, చుండూరి శ్రీను మరియు డ్వాక్రా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు..

## పేస్‌లో సృజన 2కే 25 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు సృజనా 2కే 25 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి దాదాపు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో మొదలగు పోటీలలో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించినారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఈ టెక్నికల్ ఫెస్టులు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలు భావ వ్యక్తీకరణ, సృజనాత్మకతలను వెలిగి వెలికితీయుటకు దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సి.వి.సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే. రూప అక్కేష్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం. రమణ బాబు, ఫెస్ట్ కన్వీనర్ ఎం.అప్పారావు, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఈ టెక్నికల్ ఫెస్ట్‌ని విజయవంతం చేశారు.

## టిడ్కో ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలి

### - ప్రజా చైతన్యయాత్రలో సిపిఎం నగర కమిటీ డిమాండ్ -




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏడేళ్లక్రితం ప్రారంభించిన టిడ్కో ఇళ్ల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలని,పేదల సొంతయింటి కలను నెరవేర్చాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఏడేళ్లుగా లబ్ధిదారులు అధికారప్రతిపక్ష, రాజకీయ ఉచ్చుకు బలిఅయ్యారని ఆ పార్టీ తీవ్రంగా విమర్శించింది. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా శనివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగర పరిధిలోని చింతల, కొప్పోలులో టిడ్కోఇళ్ల సముదాయాలను బృందం పరిశీలించింది. 2018 ఫిబ్రవరి 21న చింతలలో రూ.93.58కోట్లతో 'షాపూర్జీ పల్లోంజీ 'నిర్మాణ సారధ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం శంకుస్థాపన గావించిన తొలిదశ జి ప్లస్ త్రీ(1536) గృహ సముదాయాలను, కొప్పోలులో రూ 450కోట్లతో ఐజెయం నిర్మాణ సారధ్యంలో శంకుస్థాపన గావించిన మరో జిప్లస్‌త్రీ(2736) గృహ సముదా యాలు (మొత్తం 4128 గృహాలు)ఆ పార్టీ బృందం పరిశీలించింది. అనంతరం ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో అటు వైసీపీ ప్రభుత్వం, ఇటు టీడీపీ ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.కల్పన, బి. రఘురాం, నగర కమిటీ సభ్యులు తంగిరాల మహేష్, సయ్యద్ హుస్సేన్, బి.వి రావు, దారా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దామా శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు సిహెచ్ వినోద్, తోట తిరుపతిరావు, కొండూరి విశ్వసేన్, హనుమంతరావు, రాఘవరావు, స్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలపాడు బెల్లంకొండ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లంకొండ కళాశాలఅధినేత బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడారు. కళాశాల ఉపాధ్యాయులు ఎన్.నాయుడు, పి శ్రీనివాసరావు, నెహ్రూన్, లక్ష్మీకుమారి, కిరణ్ మై, స్వప్న, ప్రణీత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## సమాన హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి

### జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలంతా సమాన హక్కుల కోసం సమానత్వ సాధన కోసం ఉద్యమించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు పిలుపునిచ్చారు. స్థానిక సత్యనారాయణపురంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుల్లారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పౌర సంఘాల సమాఖ్య కార్యదర్శి జి. రమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ వేముల మాలకొండయ్య, ఐద్వా నాయకురాలు కే. రాజేశ్వరి, పెద్దినేని లక్ష్మి, వై మల్లేశ్వరి ఎన్. హరిణి, పి. ఉష, వి. విజయ, పి.భారతి, కే. కోటేశ్వరమ్మ, కే.ఈశ్వరమ్మ, కే. లక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## మార్చి 8 ఉత్సవం కాదు మహోజ్వల పోరాట ఘట్టం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏదైనా ప్రజాఉద్యమ చరిత్రను మరుగున పర్చాలన్నా, దాని స్ఫూర్తిని చంపేయాలన్నా దాన్ని ఉత్సవంగా మారిస్తే సరిపోతుందని పాలకులు అన్ని దేశాల్లో ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభకు సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు యం. విజయ అధ్య క్షతన జరిగిన సభలో ఈశ్వరయ్య మాట్లాడారు. ఈ సభలో సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు యస్. రావమ్మ, కార్యదర్శి కె. అనంతలక్ష్మి మాట్లాడారు. ఈ సభలో ఆర్. లక్ష్మి, యం. ప్రమీల, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాస్, ఏ.పి. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్. రామకృష్ణ పాల్గొన్నారు.

## సమాజంలో కళలను అందరూ ఆదరించాలి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాజంలో అంతరించిపోతున్న కళ లను ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురుయాదవ్ అన్నారు పౌరాణిక నాటకాలను చూసినప్పుడు వాటిలోని నీతిని ప్రజలు గ్రహించాలి అని ఆయన అన్నారు అంతర్జాతీయ పౌరాణిక రంగస్థలం నటులు ఏవి కోటేశ్వరరావు తన చింతామణి నాటకం ప్రదర్శనలో భాగంగా తమ ఇంటికి సాదరంగా ఆహ్వానించి ఘనంగా ఆయన సత్కరించారు

# మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహిళలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి కళ్యాణమండపంలో జిల్లా పద్మశాలియ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా వారిని గౌరవించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.

**మహిళలకు ఘన సన్మానం..**

వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలను ఘనంగా సన్మానించారు వారిలో టీ విజయలక్ష్మి, జి రాజ్యలక్ష్మి, నందం శారద, డాక్టర్ కే సురేఖ, జయప్రద, బి పద్మ, వి పండరి, బి గౌరీ, డాక్టర్ డి దాత్రికుమారి, డి నాగలక్ష్మి, జే ఉష శేషు, ఏ సుశీలమ్మ, టి శ్రీదేవి, టి సుబ్బమ్మ ఉన్నారు. కార్యక్రమానిక దొంతు సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి, ప్రకాశం జిల్లా పద్మశాలీయ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బండి రామకృష్ణ,వి వెంకటేశ్వర్లు, జట్ల మురళీధర్, దొంతు ప్రమీలారాణి, అక్కల పండరి, టి మాధవి, డాక్టర్ కె సురేఖ, పద్మశాలి పెద్దలు జి లక్ష్మీనారాయణ, జి మోహన్రావుకి రాఘవ, బి వెంకటేశ్వర్లు, దోమల పుల్లయ్య, ఎన్.హరి ప్రసాద్, సోమ ఆంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఆర్డునో ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్




కందుకూరు, మేజర్ న్యూస్ : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఆర్డునో ప్రోగ్రామింగ్ పై ఒక వారం పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో బి.టెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఎస్‌డీసీ శిక్షణకర్త యమ్.ఉమామహేశ్వరరావు నేతృత్వం వహించారు. ఈ వర్క్‌షాప్‌లో శిక్షణకర్త విద్యార్థులకు ఆర్డునో ప్రాథమిక పరిజ్ఞానం నుండి ప్రోటోటైప్ ప్రోగ్రామింగ్ వరకు వివరిస్తూ, ప్రాక్టికల్ ప్రాజెక్ట్‌లను రూపొందించడానికి మార్గదర్శనం ఇచ్చారు. కార్యక్రమ ముగింపు రోజున, విద్యార్థులు ఆర్మీ, భద్రత, స్మార్ట్ సిటీ వంటి అవసరాలకు ఉపయుక్తంగా ఉండే ఆర్డునో ప్రోటోటైప్ మోడళ్లను రూపొందించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌లు ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప డతాయని, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు కళాశాల యాజమాన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ రంగంలో ఈ.సి.ఈ, ఈ.ఈ.ఈ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, రాబోయే రోజులు ఈ శాఖల విద్యార్థులకు స్వర్ణయుగం అవుతాయని అన్నారు. విద్యార్థులు తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉత్తమ ఉద్యోగ అవకాశాలను పొందేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ లిడాక్టర్ సి.హెచ్. రవి కుమార్, ఈ.సి.ఈ విభాగ అధిపతి డాక్టర్ జి. సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన పెంచే కార్యక్రమాలను విభాగం తరపున మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ విభాగ ఫ్యాకల్టీ సభ్యులు కే.శ్రీకాంత్,షేక్ మస్తాన్ వలి, ఐ.రామకోటేశ్వరరావు, కిషోర్ కృష్ణ పాల్గొన్నారు. వర్క్ షాప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని కల్పించిన కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల అధ్యయనం కోసం సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజా చైతన్య యాత్రలు ఈ నెల 8 నుండి 17 వరకు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు అన్నారు. పంగులూరు కృష్ణయ్య భవనంలో సిపిఎం చీమకుర్తి మండల సమావేశం పూసపాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్.కె. మాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధ్యయనం కోసం సిపిఎం ప్రజా చైతన్య యాత్రలను గ్రామ- గ్రామాన నిర్వహిస్తుందని వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాము అన్నారు. పరిష్కారం చేయని పక్షంలో ఆందోళన -పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని అన్నారు మండలంలో ప్రజలు ప్రజా చైతన్య యాత్రలు జయప్రదం చేయాలని కోరారు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు కర్తవ్యాలు ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.వెంకట్రావు, సిపిఎం మండల నాయకులు టి రామారావు, ఎస్ ఆది నారాయణ, కె.చిన్నపరెడ్డి, ఎన్.శ్రీను, కొండయ్య, శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,కంకణాల వెంకటేశ్వర్లు,పి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 227 కేసులు పరిష్కారం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 227 కేసులు పరిష్కారం అయినట్లు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 72, భరణం కేసులు 4, ఎస్‌టిసి 151 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు న్యాయ మూర్తి తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా కోర్టు ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం (నల్సా )ప్రకారం న్యాయ సేవాధికార సంస్థల ద్వారా మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలు గురించి అవగాహన కలిగించారు. బార్ అసోసియేషన్‌సభ్యులు, న్యాయసేవాధికారసంస్థ ప్యానల్‌న్యాయ వాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: 9వ తేదీ (ఆదివారం)33కెవి నూతన లైన్ వర్క్ చీమకుర్తి మండలం ఉప్పలపాడు మరియు మర్రిచెట్లపాలెంలో జరుగుతున్నందున మర్రిచెట్లపాలెం, రామతీర్థం, చీమకుర్తి, ఆర్‌ఐపురంలో ఉన్న ఫ్యాక్టరీ లకు మరిచెట్లపాలెం పి. నాయుడు పాలెం, పీఎం పాలెం బండ్లమూడి. తొర్రగుడిపాడు, ఎర్రగుడిపాడు, మంచికలపాడు గ్రామాలకు గృహ, గృహేతర వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉద యం 9.00 నుండి 11.00 గంటల వరకు అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోండి

-గణపవరం ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి-

త్రిపురాంతకం, మేజర్ న్యూస్. త్రిపురాంతకం మండలం గణపవ రం ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశ పరీక్షకు మరియు ఆరు ఏడు తరగతుల బ్యాక్. లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని గణపవ రం గురుకుల బాలుర ప్రభుత్వపాఠశాల ప్రిన్సిపాల్ జి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా రాష్ట్ర విద్యాశాఖ వెబ్సైట్లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిప్రవేశం పొందిన విద్యార్థులు 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ వారు అందించే పుస్తకములు బూట్లు యూనిఫారం దుస్తులు బె ల్టు విద్యకు సంబంధించిన సామాగ్రి ప్రభుత్వ అందిస్తుందని వీటితోపాటు పోషక విలువ గలిగిన ఆహారము క్రమశిక్షణ తో కూడిన విద్య బోధించబడునని విద్యలోప్రోత్సాహంగా క్రమశిక్షణ తో పాటు సమగ్ర విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తుందని ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో 71 కేసులు పరిష్కారం

పొదిలి ,మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నేషనల్ లోక్ అదాలత్ భారత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో 60 ఐపిసి కేసులు, రెండు ఎన్ ఐ యాక్ట్ కేసులు, నాలుగు మెయింటినెన్స్ కేసులు, ఒక గృహహింస, మూడు సివిల్, ఒక ఈపి కేసులను పరిష్కరించి, రూ.63, 30,873,70ల నష్టపరిహారాన్ని కక్షిదారులకు అందించడం జరిగిందని సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం ఎస్ వి ప్రత్యూష తెలిపారు.



## పెన్షనర్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి సీనియర్ పెన్షనర్, పెన్షనర్స్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి డి దానమ్మ అధ్యక్షత వహించి మాట్లాడారు.సమాజంలో మహిళలకు అన్ని రంగాలలో సమానత్వము కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ,ఆప్యాయత, ఆదరణతో ఉన్నప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత చేకూరుతుందన్నారు.సీనియర్ మహిళా పెన్షనర్లు అయిన దుర్గావతి విజయలక్ష్మిలు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దౌర్జన్యాలు తొలగిపోతే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు వస్తాయని తెలిపారు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ మదార్‌వలి మహిళ జన్మకు వందనం కవితను ఆలాపించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఏ.బాదుల్లా, మదార్‌వలి, వీరారెడ్డి, సుబ్బారావు, మోహన్ రావు, డిఎల్ నరసింహారావు, డి దానమ్మ, ఆర్ సారమ్మ, సయ్యద్ హబీబ్, శేషమాంబ, కే విజయలక్ష్మి, పి దుర్గావతి, షేక్ బషీర్ మున్నీసా, దేవి,ఉమామహేశ్వరి, కోరికమ్మ పాల్గొన్నారు.అనంతరం మహిళా పెన్షనర్లకు పూలమాలలువేసి, శాలువులతో ఘనంగా సత్కరించారు.

## గునుపూడి ఆధ్వర్యంలో సీఎం పర్యటనకు భారీగా తరలివెళ్ళిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మార్కాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు భారీగా తరలి ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లిన వారిలో మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానిభాష, సోమిశెట్టి శ్రీదేవి, అల్లా బకాష్,కిష్టయ్య ఉన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటనకు తరలివెళ్లిన ఆముదాలపల్లి టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మార్కాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆముదాలపల్లి పంచాయతీ నుండి మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దిరాల నరసారెడ్డి, తీగదుర్తిపాడు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు నిడమనూరి వెంకటేశ్వర్లు (బలరాం) బయలుదేరి వెళ్లారు.

## బెల్లంకొండ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాల పాడు బెల్లంకొండ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లంకొండ కళాశాల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు సమాజంలో సమాన హక్కులు అవకాశాలు పొందే విధానంలో చట్టాలు మాత్రమే కాకుండా సామాజిక మనసత్వం మార్పు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ఎన్ నాయుడు, పి శ్రీనివాసరావు, నెహ్రూ న్, లక్ష్మీ కుమారి, కిరణ్ మై, స్వప్న, ప్రణీత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం





మార్కాపురం, మేజర్‌న్యూస్ :రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కా పురం పర్యటన విజయవంతం అయ్యింది. అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడులకు పాల్గొన్న సిఎం పర్యటన మొత్తం సజావుగా సాగి ంది. పరట్యన అనంతరం తిరిగి వెళ్లిపోయారు. జిల్లా ఎస్పీ పోలీస్ కంట్రోల్ రూమ్, డ్రోన్, సిసి కెమెరాలతో పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన దగ్గర నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించడమైనదని ఎస్పీ పేర్కొన్నారు. ఈసందర్భంగా పోలీస్ అధికా రులతో డీ-బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్త్ విజయవంతంగా పూర్తి చేసినందుకు సభా వేదిక, రూట్, ట్రాఫిక్, బందోబస్తు అధికారులను మహిళా సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఒక పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విధులు నిర్వర్తిస్తే, విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరి సమిష్టి కృషి కీలకమన్నారు. పోలీస్ శాఖతోపాటు ఇతర శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. బందోబస్తు విధులు చక్కగా విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి రివార్డ్స్ ప్రకటించారు. రాష్ట్ర డిజిపి ఆర్మ్డ్ గార్డ్ ఆర్ఎస్సై మస్తాన్ వల్లి, పది మంది సిబ్బందికి క్యాష్ రివార్డ్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, గుంటూరు అడిషనల్ ఎస్పీ సుప్రజ, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు,ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



## అరుదైన వ్యాధి సార్ ఆదుకోండి సార్

### - అభాగ్యులకు అండగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన ఆదిత్య కుమార్, రవి ప్రకాష్ నిరుపేదలైన ఇద్దరు అన్న తమ్ములు వెన్నుముక కణాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతున్నారు అని శనివారం మార్కాపురం పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆ పేద రోగులు గురించి సీఎంకి వివరించడం జరిగింది. దాదాపు కోట్లల్లో ఖర్చు అవుతుందని ఈ అరుదైన వ్యాధికి నివారణ కూడా అంతంత మాత్రమేనని ప్రత్యామ్నాయాలు కూడా చూస్తున్నామని వందలో ఒకరు ఇద్దరు మాత్రమే ఇలాంటి వ్యాధి వస్తుందని దీనిపై ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన సహాయాన్ని అందజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆ అభాగ్యులకు హామీ ఇచ్చారు. ఆ పేద రోగులకు అండగా ఉంటానని ముఖ్యమంత్రి హామీపై డాక్టర్ లక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఇద్దరు బాలురకు ప్రభుత్వపరంగా ఒక డాక్టర్‌గా తాను అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# రైజ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో వైభవముగా జరుపుకున్నట్లు కళాశాల సెక్రటరి శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీతేజేస్వి పొడపాటి, ( ఛైర్మెన్ ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్), కళాశాలకు విచ్చేసి విద్యార్థినులకు తనతో రైజ్ కళాశాలకు ఉన్న అనుబంధాన్ని చాల వివరముగా తెలియచేశారు. రైజ్ కళాశాలలో విద్యార్థిగా జీవితాన్ని గడిపిన రోజులు, భూమి పౌండేషన్ స్థాపనకు వేదిక రైజ్ కళాశాల అని చెప్పారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి ఎల్లప్పుడూ కొత్త విషయాలను నేర్చుకుంటూ అభివృద్ధి వైపు పయనించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ముఖ్య ముగా రైజ్ కళాశాల తన అభివృద్ధికి ఎలా చేయూతనిచ్చిందో తెలియచేస్తూ మేనేజ్ మెంట్ వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు. ఇదే కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన నల్లూరి శివపార్వతి (నాచురల్ అర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూస్ ప్రొమోటెడ్ బై గ్రామభారతి అర్గానిక్), విచ్చేసి ముఖ్యముగా మహళలు కుటుంబ సంరక్షణ, బయట ఉద్యోగ రీత్యా కష్టపడుతూ ఉంటారు, అలాంటప్పుడు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త చాలా అవసరమని ముఖ్యంగా జంక్ ఫుడ్‌ని వదిలి అర్గానిక్ ఆహార పదార్థాలపై దృష్టి పెట్టాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్ధనులు తల్లి తండ్రులు ఇచిన స్వేచ్ఛను దుర్విని యోగం చేసుకోవద్దని, ఎటువంటి పరిస్థితుల్లో కూడా విలువలను మరచి ప్రవర్తించవద్దని, ఈ రోజుల్లో కేవలము చదువే కాకుండా సంస్కారము కూడా చాలా అవసరమని, విద్యార్థులందరూ తప్పనిసరిగా బాగా చదువు కొని కళాశాలకు, మరియు వారి తల్లితండులకు మంచిపేరు తేవాలని తెలియచేసారు .

అనంతరము కళాశాల నుండి వివిధ క్రీడా విభాగాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారిని విదేకపై అతిధుల సమక్షంలో అభినందించి పురస్కారములను అందచేశారు. ఈ కార్యక్రమములో గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నారు, డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, మహిళా అధాపకులు పాల్గొన్నారు.

## చీరాల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమన్స్‌డే వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఏడుగురు మునిసిపల్ శానిటరీ మహిళా కార్మికులను సన్మానించి, వారికి నూతన వస్త్రములను అందజేశారు. ఇద్దరి బాలికలకు రెండు సైకిళ్ళను అందజేశారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ సేసిన సేవలకు ఐదుగురు క్లబ్ సభ్యులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 203 గవర్నర్పి శివరామప్రసాదు, సెక్రటరీ మురళీకృష్ణవాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య ఆధ్వర్యంలో ఇస్తర్ల సుభాషిణి నేతృత్వంలో చీరాల ఈవినింగ్ వాకర్స్ స్మార్ట్ క్లబ్ అనే కొత్త వాకర్స్ క్లబ్‌ని ప్రారంభించారు. ఇద్దరు బాలికలకు రెండు సైకిళ్ళను అందజేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, రమేష్ బాబు, సురేష్, వీరాంజనేయులు, బదిరినాథ్, డా. బాబూరావు, డా. నాగేశ్వరరావు, రూప, భాను, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో డీఈవో కిరణ్‌కుమార్



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న -డీఈవో ఏ కిరణ్ కుమార్ వీరభద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంత్రు నాయక్ అధ్య క్షతన ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో ఎ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉన్న కొద్ది సమయంలో ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని ఒక క్రమబద్ధమైన టైం టేబుల్ ఏర్పాటు చేసుకొని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థుల యొక్క కృషి అంతా ఫలితాలలో వ్యక్తమవుతుందని తెలిపారు. మంచి ఫలితాలతో పాఠశాలకు, తల్లిదండ్రులకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకునిరావాలని పిలుపునిచ్చారు. సంవత్సరమంతా ఎంత చదివామన్నది కాదని ఎన్ని మంచి ఫలితాలు వచ్చియన్నది ముఖ్యమన్నారు. చదవటం అందరూ చదువుతారు కానీ పరీక్షలు కొందరే బాగా రాయగలుగుతారని చెప్పారు.మీకు మీరుగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని,టీవీలు,సెల్ ఫోన్ లు సినిమాలతో సమయాన్ని వృధా చేసుకోరాదని మంచి ఫలితాలతో బంగారు భవితకు బాటలు వేసుకో వాలన్నారు. విద్యార్థులు విద్యా సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంత ఉత్సాహంగా ఉన్నారో పరీక్షలు కూడా బాగా చదివి అంతే ఉత్సాహంగా రాయాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్, ఎంఈవోలు ఆంజనేయులు, మస్తాన్ నాయక్, మల్లునాయక్, రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హేమా నాయక్, బాలు నాయక్, ఎపిజిబి మేనేజర్ రంజుమ్ నాయక్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, శ్రీదేవి, లక్ష్మీదేవి, కృష్ణమూర్తి నాయక్, దేవ ప్రసాద్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉలవపాడులోని సర యుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, హెచ్‌సిజిఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు శనివారం ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర యుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని గైనకాలజిస్ట్ డాక్టర్ సుస్మిత, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆళ్ల దీప్తి పాల్గొని 40 ఏళ్లు పైబడిన మహిళలకు గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చారు. డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ 40 ఏళ్ల మహిళల్లో వచ్చే అసహజమైన శారీరక మార్పులను ముందుగానే గుర్తించి గైనకాలజిస్ట్ డాక్టర్‌ని సంప్రదించినచో గర్భసంచి క్యాన్సర్ చాలా వరకు నివారించే అవకాశం వుందని దానికి ఈ పాప్ స్మియర్ పరీక్ష ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు.డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మా సరాయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎప్ప డూ ముందంజలో వుంటుందని ఇందులో భాగంగానే ప్రతి బుధవారం ఉచితంగా ఓ.పి, ప్రతి ఆదివారం ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగిం చుకున్న మహిళలకు మండల పరిధిలోని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.